కర్నూలు | నంద్యాల
వార్త
9 అక్టోబరు, 2022 ఆదివారం పేజీలు 4

# నవరత్నాలు 90 శాతం ప్రజల చెంతకు..

- ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకు
- చంద్రబాబు హయాంలో దోచుకో పంచుకో పథకం అమలు



**నంద్యాల క్రైం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరతా ్నలు 90 శాతం పూర్తిచేయడం జరిగిందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని పేర్కొన్నారు. శనివారం 17వ వార్డు విశ్వనగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, చైర్మన్ మాబున్నిసా, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జగన్ ప్రసాద్ వార్డు కౌన్సిలరు సుబ్బలక్ష్మీలు పాల్గొన్నారు. ముందుగా ఆ వార్డు ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకలు చెంతకు చేరాయా, సమస్యలున్నాయా ఉంటే నాదృష్టికి తీసుకురండి తక్షణమే పరిష్కరిస్తానని భరోసా ఇచా ్చరు. వార్డులో మంచినీరు డ్రైనేజీ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తెచా ్చరు. అక్కడే ఉన్న మున్సిపల్ అధికారులకు పరిష్కరించాలంటు అదేశించడంతో అక్కడికక్కడే పరిస్కరించడం జరిగింది. దివంగతనేత డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నిరుపేదల సంక్షేమం కోసం ఒక అడుగు ముందుకు వేస్తే ముఖ్యమంత్రి రెండు అడుగులు ముందుకు వేస్తే అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నార న్నారు. నిరుపేదల ప్రజల్లో చిరస్థాయిగా ముఖ్యమంత్రి నిలిచిపోయారని కొనియాడారు. అప్పటి టిడిపి హయాంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే ఎనో ్న కష్టాలు పడేవారిని విమర్శించారు.

2లో

## పోలీస్ క్రీడాకారినిని.. అభినందించిన జిల్లా ఎస్పి..

: తైక్వాండో పోటీల్లో క్యాంసం పతకం సాధించిన ఎఆర్ఆర్ ఎస్పై పి కల్పన....

**కర్నూలుక్రైమ్, అక్టోబర్, 08, ప్రభాతవార్త :** కర్నూలు నగర జాతీయ పోలీస్ జూడో క్లస్టర్ ఆటల పోటీల్లో క్యాంసం పతకం సాధించిన కర్నూలు ఆర్ముడు రిజర్వుడు ఆర్ఎస్సై పి కల్పనను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ అభినందించారు. 2022 సెప్టెంబర్ 19 నుండి 24 వరకు తేది వరకు ఢిల్లీలో సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 7వ జాతీయ పోలీస్ జూడో క్లస్టర్ ఆటల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ పోలీసు వారి తరుపున కర్నూలు జిల్లా పోలీసుశాఖ నుండి ఆర్ఎస్సై పి కల్పన తైకా ్వండో పోటీల్లో పాల్గొని కంచు మెడల్ క్యాంసం పతకం సాధించడం గర్వించ్చదగ్గ విషయమాన్నారు. మరిన్ని పథకాలుసాధించాలని జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకా ఒక్షించారు.




# ఢమరుకనాదంతో దద్దరిల్లిన దేవరగట్టు..!

- 2జరికలకు ఇనుపగొలుసును తెంపిన గొరవయ్య బళ్లూరు గాదిలింగ
- భక్తులను విశేషంగా ఆకట్టుకున్న గొరవయ్యల నృత్యాలు,దేవదాసినిల నృత్యం



రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్నిఉత్సవాల్లో భాగంగా శనివారం అంగరంగ వైభవంగా,రమణీయంగా జరిగిన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్బంగా ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆద్వర్యంలో సింహాసన దేవాలయంలో కొలువుదీరిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రా,కర్ణాటక రాష్ట్రాలకు చెందిన గొరవయ్యలు పెద్దసంఖ్యలో తరలివచ్చి సింహసన దేవాలయం ముందు పిల్లనగ్రోవి ఊదుతూ,గిన్నెలో భక్తులు వేసిన పాలు తాగుతూ వివిద భంగిమల్లో చేసిన నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.బల్లూరు గ్రామానికి చెందిన గొరవయ్య గాదిలింగ డుర్రుగోబరాక్..డుర్రు గొబరాక్..అంటూ 2జరికలకే ఇనుపగొలుసును తెంపడంతో దేవరగట్టు ప్రాంగణం మాలమల్లేశ్వర స్వామి నామస్మరణతో మారుమోగిపోయింది.





**ఆలూరు/హొళగుంద, అక్టోబరు 8,ప్రభాతవార్త:** సాయంత్రం దేవదాసినుల క్రీడోత్స వం, వసంతోత్స వం కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో జరిపారు. శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్స వ మూర్తులను ఎతైన గిరికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చి పాల్గొన్నారు. మహిళలు,చిన్నారులు దాదాపు 1లక్షమంది భక్తులు హాజరయ్యారు. వచ్చిన భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ ఈశ్వరయ్య ఆద్వర్యంలో ఎస్ఐలు అబ్బుల్ జహీర్, విజయ్‌కుమార్,రామానుజులు, మల్లికార్జునలు భారీ పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రీశైలం రిజర్వయర్ నుండి.. కొనసాగుతున్న నీటివిడుదల

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్08,ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వయర్ నుండి నీటి విడుదల కొనసాగుతుంది. జలశయంకు వచ్చిచేరుతున్న వరద నీటి అంచన వేస్తు దిగువకు నీటిని విడుదల చేసే ప్రక్రియ జలశయం ఇంజనీర్లు కొనసాగిస్తున్నారు. శ్రీశైలం 5 రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి నీటిని విడుదల చేసిన అదికారులు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో అదికారులు 3 గేట్లను మూసివేసి కేవలం 2 రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి దిగువ సాగర్‌కు 55,692 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల నుండి 62,025 క్యూసెక్కులనీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 42,317 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 51,324 క్యూసెక్కుల నీరు, మొత్తం 1,55,666 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. శ్రీశైలం రిజర్వయర్‌కు శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.50 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 212.9198 టియంసిలుగా నమొదు అయింది. వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 35,315 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 31,297 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.



# 'దండు'లా కదిలిన.. 'బుగ్గన' పాదయాత్ర..!

: 4గ్రామాల మీదుగా 10కి.మీ బుగ్గన కాలిబాట
: బుగ్గనతో కలిసి ఎంపి పోచా, జడ్పీ చైర్మన్‌కూడా
: బుగ్గనకు మద్దతుగా వేలమందితో 'వైకాపా దండు'
: అభివృద్ధి ఏంటో చెప్పాలనే ఈ నిర్ణయమన్న బుగ్గన





**డోన్, ప్రభాతవార్త :** అభివృద్ధి అంటే ఏమిటో జనంకు తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి బుగ్గన రాజారెడ్డి వినూత్న పద్ధతిని ఎంచుకున్నారు. డోన్‌నుంచి అనంతపురం జిల్లా రాయలచెర్వుకు రూ.46కోట్ల కొత్తగా నిర్మించిన డబుల్‌రోడ్డుతోపాటు గోసానిపల్లి, కొచ్చెర్వు, చింతలపేట, కోట్లవారిపల్లి తదితర గ్రామాల్లో తన కృషితో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలను పురస్కరించుకుని అన్ని గ్రామాలమీదుగా దాదాపు 10కి.మీ. పాదయాత్రను శనివారం పెద్దఎత్తున చేపట్టారు. కోట్లవారిపల్లిలో డబుల్‌రోడ్డును ప్రారంభించి పాదయాత్రను ఉదయం 11గంటలకు మొదలుపెట్టారు. రోడ్డు ప్రారంభంతోపాటు సచివాలయ ఉద్యోగులు తమ ఉద్యోగాన్ని ప్రభుత్వం రెగ్యులర్ చేసిన కారణంగా మండలంతోపాటు, పట్టణంలోని అన్ని సచివాలయాల ఉద్యోగులు కలసి పెద్దఎత్తున కేక్‌కటింగ్‌ను మంత్రి బుగ్గనతో చేయించారు.



2లో

## రామాయణ సృష్టికర్త ఆదికవి వాల్మీకి ని స్మరించుకోవడం అందరి భాద్యత..

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆస్పరి, అక్టోబరు 8,ప్రభాతవార్త :** రామాయణ సృష్టికర్త ఆదికవి వాల్మీకి మహర్షిని స్మరించుకోవడం అందరి భాద్యత అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఎందరికో ఆదర్శప్రాయుడని వాల్మీకి రామా అని తపస్సు చేసి మహర్షిగా అవతరించాడన్నారు. ప్రపంచానికి స్ఫూర్తినిచ్చే మహానీయుడుగా చరిత్రకెక్కాడని రామాయణం అంటే భారతీయులకు అత్యంత విశ్వాసమైందని ఇందులో అన్ని రకాల జీవిత సారాంశాలను కలబోసి ఉండడమే కాకుండ రాముడు సుగుణాలను ఆదర్శంగా తీసుకుని కొత్త ప్రపంచానికి ఆదర్శప్రాయంగా నిలిచే జీవన మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. శ్రీరాముడిని ఆదర్శమూర్తిగా రామాయణం వంటి ఘనమైన కావ్యంగా మలిచి వాల్మీకి చరిత్రలో ధన్యుడుగా నిలిచారని తెలిపారు. ముందు తరాల వారికి స్ఫూర్తి కోసం రామాయణాన్ని మార్గదర్శిగా ఎంచుకోవాలన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని అర్థం చేసుకుని ధర్మబద్దంగా జీవించాలని కోరారు. స్వార్థం, చింతన, నాది, నేను అనే దురాశ నుంచి విముక్తి పొంది సన్మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షికి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. అటవీ తెగకు చెందిన వాడు వల్మీకము (పుట్ట) నుండి వెలుపలికి వచ్చినవారు కావున వాల్మీకి మరామరా అని తపస్సు చేసిన వారు కావున మహర్షి, రెండు కలుపుకుని వాల్మీకి మహర్షి అయ్యాడన్నారు. రాముడి జీవిత చరిత్రను రామాయణముగా మహాకావ్యరచన చేసి ఆదికవి అయ్యాడని మహానీయులను స్మరించుకోవడం వల్ల భావితరాలకు మార్గదర్శకం చూపిన వారవుతామన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారన్న నానుడికి సరైన నిర్వచనం వాల్మీకి అని పేర్కొన్నారు. వాల్మీకి గొప్ప మహర్షి తపశాలి ఈయన రచించిన వాల్మీకి రామాయణాన్నే భారతీయులు ప్రామాణికంగా తీసుకుంటారన్నారు. రామాయణం లోని ఉత్తరకాండలో మనకి వాల్మీకి పూర్వాశ్రమ జీవితం గురించి తెలుస్తుందని ఆ కథనం ప్రకారం వాల్మీకికి ఆయన తల్లిదండ్రులు పెట్టిన పేరు రత్నాకర్ అని ఆయన తన కుటుంబాన్ని పోషించడానికి అడవిలో నివసిస్తూ బాటసారుల సొత్తును దోచుకుని జీవితం గడిపేవారన్నారు. ఒక రోజు నారద మహర్షిని కూడ దోచుకోబోగా నారదుడు ఆ దొంగను కుటుంబం కోసం చేసే ఈ దోపిడి ద్వార వచ్చే పాపాన్ని కుటుంబం కూడ పంచుకుంటుందా అని ప్రశ్నించారని ఔను అని దొంగ అనగా ఈ విషయాన్ని భార్య నుండి ధృవీకరించుకోమని నారదుడు అంటాడు భార్యను అడుగగా పాపాన్ని పంచుకోవడానికి నిరాకరిస్తుంది. ఆ విధంగా ఆత్మసాక్షాత్కారం పొంది, నారదుడిని క్షమాపణ కోరి, జీవిత సత్యాన్ని తెలుసుకుంటాడు. నారదుడు రామనామ మంత్రాన్ని వాల్మీకికి ఉపదేశిస్తారన్నారు.

## మహర్షి వాల్మికి జీవితం .. నేటి సమాజానికి ఆదర్శం ..

- నేడు మహారుషి, ఆదికవి వాల్మికి మహర్షిజయంతి
- గత ఐదేళ్లుగా రాష్ట్ర పండుగగా మారిన వాల్మికి జయంతి



**కొలిమిగుండ్ల, అక్టోబరు 8, ప్రభాతవార్త :** సంస్కృత, సాహిత్యంలో పేరెన్నికగల ప్రధాన ఆదికవి వాల్మికి మహర్షి జీవితం నేటి సమాజానికి ఎంతో అదర్శ ప్రాయమైనదిగా చెప్పవచ్చు. నేడు మహా ఆదికవి వాల్మికి జయంతి ఉత్స వాలు జిల్లా నలుమూలలా వైభవంగా నిర్వహించడానికి అధ్యాత్మిక వక్తలు, వాల్మికి(బోయ) సామాజిక వర్గ ప్రజలతో పాటు, ప్రభుత్వ పెద్దలు సైతం అధికారికంగా అన్ని ఏర్పాట్లు చేశారు. వాస్తవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వాల్మికి జయంతికి ప్రభుత్వాలు పెద్దగా ప్రాధాన్యత ఇచ్చిన దాఖాలాలు లేవు. అయితే రాష్ట్రం ఎపి, తెలంగాణాగా విడిపోయిన తరువాత కుల సామాజిక వర్గాల ప్రాతిపాదికన రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నాయి. ఇందులో బాగంగానే వాల్మికిబోయ సామాజిక ఓట్ల కోసం రాష్ట్రం విడిపోయిన తరువాత ప్రభుత్వాలు వాల్మికి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించాయి. అయితే బోయల న్యాయమైన డిమాండ్ అయిన ఎస్టీ రిజర్వేషన్ పట్ల ఏ రాజకీయ పార్టీ కూడా చిత్త శుద్దిగా ప్రయత్నించడం లేదన్నది బహిరంగ రహస్యం. ఈ సందర్భంగా వాల్మికి మహర్షి యొక్క జీవితాన్ని ఒక్కసారి పరిశీలిస్తే .. వాల్మికిమహర్షి అసలు పేరు రత్నాకరుడు. అక్షరజ్ఞానం ఎరుగని అయన అడవుల్లో జంతువులను వేటాడటంతో పాటు, అడవుల్లో ప్రయాణించే బాటసారులను దోచుకొని ఒక బోయ వాడిగా జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో ఒక ముని(నారదమహర్షి) రత్నాకరుడికి తారసపడుతాడు. దీంతో అయనను కూడా దోచుకోడానికి ఈ దొంగ ప్రయత్నిస్తాడు.

2లో

## అంతర్ రాష్ట్ర మోటార్ సైకిళ్ల దొంగలు అరెస్ట్..

- నిందితుల వివరాలను వెల్లడించిన డీయస్పీ
- పోలీసులకు జిల్లా ఎస్పీ అభినందనలు

**కౌతాళం, అక్టోబర్08, ప్రభాతవార్త :** వివిధ చోరీ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న అంతర్ రాష్ట్ర బైకు దొంగలను కౌతాళం పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఆదోని డీయస్పీ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో కోసిగి సీఐ ఎరిషావలి, ఎస్ఐ నరేంద్ర కుమార్‌రెడ్డి ముద్దాయిలు దొంగలించిన 21 మోటార్ సైకిళ్లను శనివారం రికవరీ చేశారు. సీజ్ చేసిన 21 మోటార్ సైకిళ్ల యొక్క విలువ సుమారు రూ.14 లక్షలు ఉంటుందన్నారు. డీయస్పీ వినోద్‌కుమార్ వివరాలను వెల్లడించారు. ముద్దాయిలు బసవరాజు, రొడూరు గ్రామ, ఆర్లబండ దుర్గయ్య గోతులదొడ్డి గ్రామం, తునకాల మాంతేష్ గోతులదొడ్డి గ్రామానికి చెందిన వారు. ముద్దాయిలు దొంగతనాలు గత రెండు నెలల నుంచి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మోటార్ సైకిళ్లను దొంగలిస్తూ నేరాలకు పాల్పడుతున్నారు. మొత్తం 21 బైకులు ఉండగా, కౌతాళం పోలీస్‌స్టేషన్ పరిధిలో 03, అనంతపూర్ టౌన్ పరిధిలో 02, రాయచూరు టౌన్ పరిధిలో 07, హైదరాబాద్ సిటీ పరిధిలో 09 జరిగినట్లు విచారణలో తేలిందన్నారు. ముద్దాయిలను మండలంలోని బాపురం చెక్‌పోస్టు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ముద్దాయిలు ముగ్గరు కౌతాళం మండలానికి చెందినవారేనన్నారు. వీరు ముగ్గరు స్నేహితులు కాగా, వీరు బేల్దారి పని, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వీరు సుమారు రెండు నెలల నుంచి దొంగతనం చేయడం మొదలుపెట్టి ఇప్పటివరకు 21 మోటార్ సైకిళ్లను దొంగలించారు. రాయచూరులో 07, హైదరాబాద్‌లో 09, అనంతపురంలో 02, కౌతాళం మండలంలో ఉరుకుంద గ్రామంలో 03 చొప్పున మొత్తం 21 వివిధ రకాల మోటార్ సైకిళ్లను పలు దఫాలుగా దొంగలించి సదరు ముద్దాయిలు రొడూరు గ్రామంలోని ముద్దాయి బసవరాజ రేకులషెడ్డులో దాచి ఉంచారు. కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డికి వచ్చిన సమాచారం మేరకు మధ్యవర్తులను తీకెళ్లి బాపురం చెక్‌పోస్టు వద్ద సోదాలు జరపగా, పై నిందితుల బాగోతం బయటపడిందన్నారు. ఈ మోటార్ సైకిళ్ల దొంగతనం రికవరీ కేసు ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ఆదోని డీయస్పీ వినోద్ కుమార్ యొక్క దర్యాప్తు బృందం ఎరిషావలి, ఎస్ఐ నరేంద్రకుమార్, పోలీసు సిబ్బంది, ఏఎస్ఐ మహబూబ్‌బాషా, మద్దిలేటి, హుసేన్‌బాషా, వీరేష్, వీరాంజి, భాస్కర్, అశోక్, మోన్‌రాజ్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.



## అసెంబ్లీని రద్దుచేసి మూడు రాజధానుల పేరుతో ఎన్నికలకు రండి..

**కర్నూలు న్యూసిటి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకునిగా ఉన్న సమయంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజధాని అమరావతిలోనే ఉండాలని ఇందుకోసం ప్రభుత ్వం అవసరమైన భూములను రైతుల నుంచి భూసేకరణ చేసి నిర్మాణాలు చేపట్టాలని అప్పటి తెలుగుదేశం ప్రభుత్వానికి సాక్షాత్తు శాసన సభలో బలంగా డిమాండ్ చేశారు. ఇదే అంశం పై 2019ఎన్నికల్లో కూడ ప్రజలకు హామి ఇచా ్చరు. రాజధాని అమరావతిలోనే ఉంటుందని అయితే 2019 ఎన్నికల్లో గెలుపొంది అధికారం చేపట్టిన తరువాత అమరావతి రాజధానికి భూములిచ్చిన రైతులపై కక్షసాధింపుకు దిగి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కి మూడురాజధానులంటూ కొత్త నాటకానికి తెరతీశారని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అరోపించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ప్రజలు మూడు రాజధానులు కోరుకుంటున్నా రన్న నమ్మకం, ధైర్యముంటే శాసన సభను రద్దుచేసి మూడు రాజధానుల అంశంతో ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. ఎన్నికల ముందు వైసీపీ నాయకులు మా నాయకుడు అమరావతిలోనే ఇళ్లు కట్టారు. అమరావతే రాజధానిగా ఉంటుందని చంద్రబాబు కనీసం ఇళ్లు కూడ కట్టుకోలేదని విమర్శించారు. అలాంటి వైసీపీ నేతలు నేడు మూడు రాజధానులంటూ మూర్ఖంగా మాట్లాడుతూ ఉద్యమాలు చేపట్టాలని వైసీపీ క్యాడర్‌కు సూచించడం, ప్రజలను రెచ్చగొట్టడం, ప్రజల మధ్య ప్రాంతీయతత్వాన్ని సృష్టించి గొడవలు సృష్టించేందుకు పూనుకుంటున్నారని విమర్శించారు.



**కుప్పంలో కాదు పులివెందులలో గెలువండిః** కుప్పంలో చంద్రబాబును ఓడిస్తామని ప్రగాల్పాలు పలుకుతున్న వైసీపీ నాయకులు ముందు పులివెందులలో గెలిచి ఆ తరువాత కుప్పం గురించి అలోచించాలని సలహా ఇచా ్చరు. ఇటీవల మీ జగన్‌గారి కుప్పం పర్యటన ఎలా సాగిందో రాష్ట్రం 5కోట్ల మంది ప్రజలు చూశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గుండాయిజం ప్రదర్శించినందుకే కుప్పం ప్రజలు ముఖ్యమంత్రి జగన్ పర్యటనకు దూరంగా ఉన్నారు. ఇది తెలిస్తే సిఎం ముందు పరువు పోతుందని తెలిసి పొరుగు రాష్ట్రాలు తమిళనాడు, కర్నాటక, కడప జిల్లాల నుంచి డబ్బు, మద్యం ఇచ్చి ప్రజలను ముఖ్యమంత్రి సభకు తరలించారన్నారు. ప్రజల అండదండలతో తెలుగుదేశం పార్టీ 160 సీట్ల గెలుచుకోవడం తథ్యమని వైసీపీ వారు కుప్పంపై పగటి కలలు మానాలని సూచించారు.

## శునకాలు బాబోయ్ శునకాలు..!

- వార్డుల్లో కుక్కలు స్వైర విహారం
- మూడేళ్ళ చిన్నారిని కరిచిన కుక్కలు

**నంద్యాల క్రైం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణ వార్డుల్లో శునకాలు బాబోయ్ శునకాలు వీటితో భయాందోళనలకు గురవుతున్నారు. వార్డుల్లో తండోపతండాలుగా కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. మనుష్యుల కన్నా కుక్కలే విశ్వాస ంగా ఉంటాయంటారు. ఆ కుక్కలే మూడు సంవత ్సరాల చిన్నారి ప్రాణయముల య్యారు. శనివారం నంద్యాల పట్టణంలోని చాంద్‌బడలో మూడు సంవత ్సరాల పాప ఇంటివైపు అడుకొనుచుండగా ఒక్కసారి శునకాలు మీదపడి విక్షణారహితంగా కరిచాయి. బౌవ్‌బౌవ్‌మంటూ చిన్నారి ముఖాన్ని, చేతులను భయంకరంగా కరిచాయి. ఆసమయంలో తల్లిఅడ్డుపడడంతో పాపకు ప్రాణపాయం తప్పింది. సామాజిక మాధ్యాల ద్వారా ఎన్నిసార్లు బాధితులు ఫిర్యాదు చేసినప్పటికి మున్సిపల్‌శాఖ కమిషనర్, చైర్మన్లు పట్టించుకోలేదని అందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాప నిండుప్రాణం బలిఅయ్యేది. గతంలో వార్డు వార్డులో కుక్కల ప్రభావం ఎక్కువగా ఉంది. వాటిని నియంత్రించడంలో మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్ట లేదని ప్రజలు అరోపణ చేస్తున్నారు. నంద్యాల పట్టణంలో దాదాపు 200 పైబడి కుక్కలు వీధుల వెంట తిరుగుతు న్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కుక్కల బారీ నుంచి ప్రజలను రక్షించాలని కోరారు. ఈక్రమంలో చాంద్‌బడా వార్డులో ఈప్రమాదం సంభవించింది. ఆ వార్డు కౌన్సిలర్ తబ్రేజ్ సహాయంతో పసిపాపను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి చేర్చారు. అక్కడ డాక్టర్లతో పాపకు మెరుగైన వైద్యసేవలు అందించాలని పాపను కాపాడాలని డాక్టర్లకు కౌన్సిలర్ విన్నవించారు.



# 'దండు'లా కదిలిన 'బుగ్గన' పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

**బుగ్గనతో కదిలిన వైకాపా దండు:** కోట్లవారిపల్లిలో మొదలుపెట్టిన బుగ్గన పాదయాత్ర దర్మారం సర్కిల్, గోసానిపల్లి, చింతలపేట, కొచ్చెర్వు గ్రామాలమీదుగా అశేషజనవాహినిమధ్య సాగింది. దాదాపు 4గంటలపాటు సాగిన పాదయాత్రలో నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందారెడ్డి, కర్నూలు జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి, మీట్ కార్పొరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష, డోన్ జడ్పీటిసి బద్దల రాజ్‌కుమార్‌లతోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, వైస్ ఛైర్మన్‌లు, వైకాపా నేతలు, కార్యకర్తలు వేలాదిమంది 'వైకాపా దండు' కలిసి కాలిబాట పట్టారు. పల్లెలమీదుగా సాగిన బుగ్గన పాదయాత్ర కొచ్చెర్వులో సచివాలయాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ముగిసింది. అడుగడుగున బుగ్గనకు ప్రజలు నీరాజనం పలికారు. అనుకోకుండా పాదయాత్ర చేపట్టిన బుగ్గన కార్యక్రమాన్ని తిలికించేందుకు కన్నపుకుంట, కమలాపురం, మల్కాపురం, ఎర్రగుంట్ల, డోన్, దర్మారం తదితర గ్రామాలనుంచి వైకాపా కార్యకర్తలు, బుగ్గన అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఆయనకు సంఘీబావంగా పాదయాత్రలో పాల్గొనడం విశేషం.

**అభివృద్ధి ఏంటో తెలిపేందుకే ఈ పాదయాత్ర: బుగ్గన**
గతంలో ఏలిన పాలకులు ఎటువంటి అభివృద్ధి చేపట్టకపోవడంతో డోన్ ప్రాంత ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారని అందుకే అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తూ జనానికి వివరించేందుకే పాదయాత్రను చేపట్టినట్టు బుగ్గన చెప్పారు. అభివృద్ధిలో ఏ నియోజకవర్గంతోనైనా పోటీ పడతామని ఆయన చాలెంజ్ చేసారు. చివరికి కుప్పంతోనైనా సరే చాలెంజ్ అంటూ మాట్లాడారు. ఏళ్ళతరబడి సింగిల్‌రోడ్‌గా ఉన్న రాయలచెర్వు రోడ్‌ను 46కోట్లతో డబుల్‌రోడ్ చేసామని దీనివల్ల ఎన్ని గ్రామాల ప్రజలు బాగుపడతారన్నారు. వీటితోపాటు డోన్‌లో వందపడకల ఆస్పత్రి, చెర్వులకు నీళ్లనింపే కార్యక్రమం, పార్క్‌లు, మున్సిపల్ కాంప్లెక్స్‌లు ఒక్కటేమిటి దాదాపు 15వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 2014లో ఎంఎల్‌ఏగా తనను గెలిపించినప్పటికి తనను ఏమీ చేయనివ్వకుండా అప్పటి టిడిపి ప్రభుత్వం కట్టిపడేసిందన్న ఉద్దేశ్యంతో తిరిగి 2019లో సైతం ఎంఎల్‌ఏగా అఖండ మెజార్టీతో గెలిపించిన మీకు ఎంత అభివృద్ధి చేసి రుణం తీర్చుకోగలనని అన్నారు. ఏమి చేసినా తక్కువేనని ఇంకా డోన్‌కు చేయాలన్న తపన తనను నిదురలోకూడా వెంటాడుతుంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోట్రికె హరికిషన్, జాకీర్‌హుస్సేన్, సీనియర్ నాయకులు ముడియాల నాగభూషణంరెడ్డి, సిద్దనగట్టు చంద్రశేఖర్‌రెడ్డి, కెడిసిసి జిల్లా డైరెక్టర్ సీమ సుదాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు, అడ్వకేట్ శీలం భాస్కర్‌నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు అర్డ్ రమణ, దారా హరినాథరెడ్డి, మహేశ్వరరెడ్డి, గ్రానైట్ ఓనర్స్ అసోషియేషన్ నాయకులు బైసానిరాజు, ఆలా సాయి, కమలాపురం శేఖర్, ఆయా గ్రామాల నాయకులు బుగ్గన జయచంద్రారెడ్డి, శివరామిరెడ్డి, కమలాపురం మధు, చనుగొండ్ల వెంకోబరావు, గోసానిపల్లి మదవయ్య, సచివాలయ ఉద్యోగులు రమేష్, సుభాషిణి, మెట్టు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలు 90 శాతం ప్రజల చెంతకు

**(మొదటి పేజీ తరువాయి)** చంద్రబాబు రియల్‌ఎస్టేట్ ఉద్యమం అభివృద్ధి ఒకేచోటే కేంద్రీకరింప చేయకుండా అన్నివైపులా అభివృద్ధి విస్తరింపచేయాలనే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. అభివృద్ధి చేయని ప్రాంతాల గురించి ఉద్యమం పేరుతో డ్రామాలు, ధర్నాలు చేస్తునా న్నరని యద్దేవా చేశారు. 50 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఏ ఉద్యమబాట పట్టలేదని అందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు తన అనుచర గణంతో కృత్రిమ రియల్‌ఎస్టేట్ ఉద్యమం నడిపిస్తున్నారని అరోపించారు. చంద్రబాబు హయాంలో దోచుకో పంచుకో తీసుకో అనే టిడిపి పథకం అమలు అయిందని విమర్శించారు. చంద్రబాబు దోపిడి అంతా ఇంతకాదని అరోపించారు. ఎక్కడ ఏ ప్రాంతంలో కూడ అభివృద్ధి జరగడంలో సున్నాగా మారిందని ఎద్దేవా చేశారు. ఈకార్య క్రమంలో వైస్ ఛైర్మన్ పాంషావలి, వైసీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, దృశ్యకలల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఎపిఎస్‌పిడిసిఎల్ డా.శశికళారెడ్డి, బెస్తసంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## "మహర్షి వాల్మికి జీవితం .. నేటి సమాజానికి ఆదర్శం ..'

**(మొదటి పేజీ తరువాయి)** అయితే అముని ఎవరి కోసం నీవు ఈ దొంగతనాలకు పాల్పడుతున్నావని అడుగుతాడు. అప్పుడు అడవిలో వున్న తనభార్య బిడ్డలను పోషించుకోవడానికి అని అయన సమాధానం చెపుతాడు. అయితే ఈ పాపంలో నాభార్య బిడ్డలకు కూడా వాటావుంటుందిగా, వారు కూడా ఈపాపాన్ని పంచుకుంటారేమో అడుగమని ముని సలహా ఇస్తాడు అయితే ఇందుకు రత్నాకరుడి భార్య బిడ్డలు అంగీకరించరు. దీంతో ఆదొంగ తీవ్ర ఆలోచనలో పడి ఆత్మ సాక్షాత్కారం పొంది, తనను క్షమించమని ఆ మునిని వేడుకుంటాడు. తనకు భక్తి మార్గన్ని ఉపదేశించమని మునిని కోరగా ముని రామా .. రామా .. అంటూ ఉచ్చరించమని ఉపదేశిస్తాడు. అయితే ఆబోయవాడు ఆ పదాన్ని పలకలేక పోతాడు. దీంతో ఆముని మరా .. మరా అంటూ పలకమని చెబుతాడు. దీంతో మరా .. మరా .. అని పలుకుతూ రామ మంత్రాన్ని ఉపదేశిస్తాడు. అలా పలుకుతూ ఆబోయ వాడు దీర్ఘ తపస్సులోకి వెళ్లగా చుట్టూ పుట్ట(వాల్మీకం) పెరుగుతుంది. పుట్ట నుండి అవిర్భవించాడన్న అయనకు తపస్సు అన ంతరం వాల్మికిగా పేరు వచ్చింది. అనంతరం హిందువుల అరాధ్యదైవం శ్రీరాముడి చరిత్రను అయన వాల్మికి రామాయణ కావ్యంగా రచించి ప్రసిద్ది చెందాడు. సంస్కృతంలో రచించిన రామాయణ కావ్యంలో 7 కాండాలు, 23శ్లోకలతో, 4లక్షల ఎనభైవేల పదాలున్న అతిపెద్ద కావ్యంగా ఇది ప్రసిద్ది చెందింది. ప్రపంచ ప్రసిద్ద అంగ్లరచన 'ఇలియాడ్' కు ఇది నాలుగురెట్లు పెద్దదిగా వుందంటే రామాయణ కావ్యం గొప్పతనం మనకు అర్థమవుతుంది. అంతే కాకుండా మహభారత కావ్యంలో ఇది పావు వంతు వుందని పెర్కొంటారు. రామాయణం దాదాపు క్రీ.పూ 500లో రాయబడిందని నమ్మకం. మరోవైపు ఈ క్రమంలో వాల్మికి మహర్షి హిందువుల అరాధ్య దైవం శ్రీరామచంద్రుడి ధర్మపత్ని సీతమ్మ తల్లికి అడవిలో ఆశ్రయం కల్పిస్తాడు. చిరంజీవులైన లవకుశల జననం వరకు కంటికి రెప్పలా ఆతల్లిని కాపాడుతాడు. దీంతో శ్రీరాముడు కూడా వాల్మికిని ఎంతగానో ఆరాధిస్తాడు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన వాల్మికి మహర్షి జీవితం సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆదర్శం అని చెప్పక తప్పదు. కాగా ఇటీవల కాలంలో వాల్మికి జయంతికి అధిక ప్రాధాన్యత ఏర్పడింది. ఓవైపు అధ్యాత్మిక వేత్తలు, హిందూ సమాజం వాల్మికి జయంతిని జరుపుకోవడం పరిపాటి. అయితే ప్రభుత్వం కూడా ఇటీవల కాలంలో వాల్మికి జయంతిని అధికారికంగా నిర్వహించాలని అదేశించడంతో వాల్మికి జయంతి ఉత్సవాలకు మరింత ప్రాధాన్యత పెరిగింది. దీంతో జిల్లా వ్యాప్తంగా నేడు వాల్మికి జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అధికారులు, వాల్మికి(బోయ) సోదరులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

## బళ్లారి చౌరస్తాలో కొవ్వొత్తులతో నిరసన




**కల్లూరు, అక్టోబర్8, ప్రభాతవార్త:** పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా కదిరి తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ కందికుంట ముఖ్య అనుచరుడు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి ఇంతియాజ్ వేధింపులకు ఆత్మహత్య చేసుకుని బలవన్మరణం చెందిన ఇంటర్ విద్యార్థిని సంధ్యారాణి మృతి చెందిన విషయం తెలిసిందే. సంధ్యారాణి ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పిస్తూ బాలిక మృతికి కారణమైన టీడీపీ నేత రాళ్లపల్లి ఇంతియాజ్‌ను కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం బళ్లారి చౌరస్తా నుండి వై జంక్షన్ వరకు కొవ్వొత్తులతో నిరసనతెలియజేయడం జరిగింది.ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్,బీ.వై.రామయ్య, ఎమ్మెల్సీ వైఎస్సార్ మహిళా విభాగం రాష్ట్రఅధ్యక్షురాలు పోతులసునీత మరియు కార్పొరేటర్లు,వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ఎన్‌ఆర్‌ఎంఏ ఉన్నత పాఠశాల రజతోత్సవ వేడుకలు

– 22 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల సమ్మేళనం
– మాజీ,తాజా ఉపాధ్యాయులను,విద్యా వలంటీర్లను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు



**కల్లూరు, అక్టోబర్8, ప్రభాతవార్త:** కల్లూరు మండలం బొల్లవరం గ్రామంలో నీలం రామచంద్రయ్య స్మాకర ఎయిడెడ్ ఉన్నత పాఠశాల రజతోత్సవ వేడుకలను 22 బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను, విద్యావలంటీర్లను ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ప్రస్తుత ఉపాధ్యాయులను పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన గ్రామ పెద్దలను సన్మానించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజా హుస్సేన్, ఉపాధ్యాయులు రాముడు మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఎన్‌ఆర్‌ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలగా మార్పు చేయడం జరిగిందని తెలిపారు.పాఠశాలకు ప్రహరిగోడతోపాటు విద్యార్థులకు టాయిలెట్స్ కావాలని అధికారులకు తెలిపారు.పాఠశాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని కోరారు.కల్లూరు ఎంపిడివో జి.వి.రమణమూర్తి,ఎంఈవో ఎం.శ్రీనివాసులు కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు.ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సమకూర్చి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం 2001-2002 నుంచి 2021-2022 బ్యాంచ్‌ల పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై సంఘటితమై కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చారు. పూర్వ ఉపాధ్యాయులు వేముల కృష్ణుదు,సుబ్బ లక్ష్మమ్మ,శేషగిరిరావు, బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ ఐక్యవేదిక నాయకులు శేషఫణి,వైహెచ్‌పీఎస్ నాయకులు ఎరుకల రాజు,సర్పంచ్ ఎస్.మంగమ్మ,ఎంపిటిసి సభ్యురాలు కె.ఆదిలక్ష్మి,గ్రామపెద్దలు,ప్రజలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దన్న మృతికి నివాళులర్పించిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్8, ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని సంజామల మండలం ముచ్చలపురి గ్రామానికి చెందిన ఈర్ల గుర్రప్ప యాదవ్ తండ్రి పెద్దన్న(80) అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థ్రోబాక్సింగ్ ఛైర్మన్ బీసీ ఇందిరారెడ్డి గ్రామానికి చేరుకుని పెద్దన్న భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## సీపీఐ జాతీయ మహాసభల విజయవంతం కోసం నిధి వసూళ్ల కార్యక్రమం

**బనగానపల్లెరూరల్, అక్టోబర్8, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 18వ తేది వరకు సీపీఐ జాతీయ మహాసభలు విజయవాడ నగరంలో నిర్వహించనున్నారు.సీపీఐ 24 జాతీయ మహాసభల విజయవంతం కోసం బనగానపల్లె పట్టణంలోని షాప్ టూ షాప్ ప్రచారం నిర్వహిస్తూ నిధి వసూళ్ల కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి,సంజీవులు,మండల సహాయ కార్యదర్శులు,సీపీఐ నాయకులు శివనాగయ్య,బాలకృష్ణ,ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి,నియోజకవర్గ కార ్యదర్శి ఎన్.పవన్‌కళ్యాణ్ మరియు కార్యకర్తలు ఉసేని,పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో వరుస దొంగతనాలు యధృచ్ఛికమేనా..? లేదా పాత నేరస్తులను ఎవరైనా ప్రేరేపిస్తున్నారా..?

**ఆదోని, అక్టోబరు 8, ప్రభాతవార్త :** ఆదోని కేంద్రంగా అనేక అక్రమాలు సాగుతున్నాయి. రైల్వే లైన్ ఉండడం అక్రమార్కులకు వరంగా మారింది. పోలీస్ కళ్లు కప్పి నేరస్తులు రైల్వే మార్గాన సులువుగా తప్పించుకుంటున్నారు. మట్కా,గుట్కా,పేకాట,ఫేక్ కరెన్సీ..వడ్డీల దందా..నాటు ఘాటు..రైల్వే ట్రాక్ చావులు..దొంగతనాలు.. బియ్యం..భూమాఫియా ఇలా ఒకటేంటి అడ్డమైన వ్యవహారాలన్నింటికి ఆదోని పెట్టింది పేరు.. ఇదిలా ఉంటే ఇటీవల పట్టణంలో చోటు చేసుకుంటున్న వరుస దొంగతనాలు ప్రజల్లో అనేక సందేహాలు రేకెతిస్తున్నాయి. కేవలం నెలల వ్యవధిలో సుమారు 20కిపైగా దొంగతనం కేసులు నమోదు కావడం గమనార్హం. గత ఆగస్ట్ 27న సీసీ కెమెరాలు ధ్వంసం చేసి షరాఫ్ బజార్‌లోని ఓ గోల్డ్ షాపుని లూటి చేసిన వ్యవహారం జిల్లాలో సంచలనం రేపింది. అయితే 24గంటలు తిరగకముందే కథ సుఖాంతం కావడం కొసమెరుపు. ఆర్‌టీసి బస్టాండులో బంగారు,వెండి ఆభరణాలతో ఉన్న బ్యాగ్ దొరికిందని పోలీస్‌లకు సమాచారం రావడం ఆ వెంటనే అనుమానితుడిని,ఆ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిపోయింది. 25కేజీల చొప్పున వెండి,బంగారంతో పాటు రూ.5లక్షల నగదు ఉన్నట్లు రికార్డ్ చేశారు. అయితే 15తులాల బంగారం,ఒక డైమండ్ నెక్లస్ నగదు రికార్డ్‌లో మాయమైనట్లు డిపార్ట్‌మెంట్‌పై ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ కథ అంతా సులువుగా సుఖాంతం కావడం వెనక పరిష మొల్లాకు చెందిన మాజీ కౌన్సిలర్ ఫకృద్దీన్,దాదా కలందర్.ఖాజా అను నలుగురు కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. ఆఫీసర్‌లకు తలలో నాలిక వలె క్రైమ్ బ్యాచ్‌లో ఎక్కువ కాలం ఆదోని లోనే పనిచేసిన ఒక కానిస్టేబుల్ బంగారు దొంగతనం వ్యవహారం భంగం కాకుండా సక్కబెట్టినట్లు సొంత శాఖలోనే గుసగుసలు. అయితే బంగారు షాపులో దొంగలు ఎలా చొరబడ్డారు..షటర్ తాళాలతో పాటు లోపలి లాకర్స్‌ను ఎలా తీయగలిగారు.. అనే సందేహాలు ప్రజలతో సహా పోలీస్‌లను సైతం వేధిస్తున్న ప్రశ్న. ఘటన జరిగిన రోజు క్లూస్ టీమ్ ద్వారా పరిసర ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. కానీ వరుస చోరీలు ఇప్పుడిప్పుడే ఎందుకు జరుగుతున్నాయి. మొన్నటి దాకా దొంగల దాడిచప్పుడు లేదు. పైగా ఇది వేసవి కాలం అసలు కాదు. మరిలా తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి కొల్లగొడుతున్నది. ఎవరు..? పాత నేరసు_లను నేరాలకు ఉసిగొల్పి శాఖలో ఎవరైనా హై డ్రామా నడుపుతున్నరా..? ఇలా ఐదో..పదో నేరాలకు ఉప్పు అందించి తిరిగి నేరస్తులను తామే పట్టుకున్నట్లు డ్రామా నడిపి పైఅధికారుల దృష్టి మరల్చడానికి యత్నిస్తున్నారా..? వరుస దొంగతనాలు ఇంతకి యాధృచ్ఛికంగా జరుగుతున్నాయా లేక ఈ భాగోతం వెనక ఏదైనా కాకి కథ ఉందా..? అనేది పోలీస్ నిఘా వ్యవస్థ నిగ్గు తేల్చాలి. మరి క్రైమ్ తోపులమని చెప్పుకుని నేరస్థులతో అల్లుకునిపోయిన కొందరి కానిస్టేబుల్స్‌ను అప్పటి జిల్లా బాస్ తలో దిక్కుకు ఏరిపడేశారు. 2002లో గుర్తు తెలియని వ్యక్తి ఒకరు కత్తి పోట్లు పొడిచిన ఘటనకు సంబంధించి గుర్తు తెలియని వ్యక్తిని పట్టుకోవడానికి క్రైమ్ బ్యాచ్ టీమ్ అప్పట్లో తెగ హడావుడి చేసిందే కానీ చివరికి సుభాన్ అనే ఒక హోంగార్డ్ నింధితుడిని పట్టుకుని శభాష్ అనిపించాడు, అప్పటి జిల్లా బాస్ ఈ హోమ్ గార్డ్‌ను అభినందిస్తూ పీసీగా ప్రమోట్ చేస్తానని అప్పట్లో చెప్పడం కూడా జరిగింది. పరిషమొల్లకు చెందిన ఆ నలుగురు కాల్‌లిస్ట్ తవ్వితే దొంగల దొరతనం తేటతెల్లమయ్యే అవకాశం ఉంది. వేచిచూడాలి మరి ఉన్నతాధికారుల చర్యలు ఎంటనేది..!

## వికేంద్రీకరణతోనే రాష్ట్ర ప్రజలకు సమన్యాయం

: అమరావతి రాజధాని వద్దు..మూడు రాజధానులు ముద్దు..!

**చిప్పగిరి, అక్టోబరు 8, ప్రభాతవార్త :** వికేంద్రీకరణతోనే అందరికి సమన్యాయం జరుగుతుందని అమరావతి వద్దు.. మూడు రాజధానులు ముద్దు అని చిప్పగిరి ఎంపిపి దంపతులు జూటూరు హేమలత,మారయ్యలు పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి రాజధాని కావాలని అక్కడ కొంతమంది రైతులను రెచ్చగొట్టి డ్రామా ఆడుతున్నాడని ఆరోపించారు. నిజంగా రైతుల కోసం పోరాడే తత్వం ఉంటే చంద్రబాబు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రైతుల కోసం పోరాటం చేయాలన్నారు. అలాకాకుండ అమరావతిలో తన కుటుంబ సభ్యులు బినామీ పేర్లతో టిడిపి నాయకులు బినామీ పేర్లతో అక్రమ సంపాదన ముందుగానే ఆస్తులను కూడబెట్టి అమరావతి రాజధాని కావాలని పేర్కొంటే ఇది ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మూడు రాజధానులతో అన్ని ప్రాంతాల వాసులకు సమన్యాయం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వికేంద్రీకరణతో మూడు రాజధానులు ఏర్పాటు చేసే అంశం న్యాయమైందన్నారు. చంద్రబాబుకి మతిభ్రమించి ఆ వయసులో ఏం మాట్లాడాలో తెలియక ఏదో ఒకటి మాట్లాడుతున్నాడని వారు ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా వికేంద్రీకరణకు అందరు మద్దతు పలికి అన్ని ప్రాంతాల వారికి న్యాయం జరిగేవిధంగా సిఎం జగన్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతిఒక్కరు స్వాగతించాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని పరిపాలించడంలో దేశంలోనే రెండోస్థానంలో నిలవడం ఇందుకు నిదర్శనమన్నారు. వాలంటరీ వ్యవస్థ విదేశాల్లో కూడ అమలు చేసి జగన్ నిర్ణయాలను పాటిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ఆదోని రూరల్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె వెంకటేశులు అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల చిన్నహోతూరు చెరువుకు గండిపడటం వల్ల నాగనాథన హళ్లి చెరువు నుండి సుమారు 100ఎకరాల వరకు పంటపొలాలు నీట మునిగాయి. ఈ పంట పొలాలను శనివారం రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ధణాపురం,నారాయణపురం,నాగనాథనహళ్లి గ్రామాల పొలాలు నీట మునగడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. మిరప,ఉల్లి,పత్తి,వరి,టమోటా తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఎకరానికి రూ.50వేల నుండి రూ.1లక్ష వరకు పెట్టుబడులు పెట్టారని పెట్టుబడి మొత్తం నీటిపాలైందన్నారు. తక్షణమే వ్యవసాయాధికారులు పంటపొలాలను పరిశీలించి ఎకరాకు రూ.50వేలు ప్రకారం పంటనష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే గత ఏడాది ఇన్సూరెన్స్ పరిహారం అందని రైతులకు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఈయన వెంట పలువురు వున్నారు.

## దేవరగట్టులో జత టెంకాయలు రూ.100లు

– టెంకాయల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు

**హొళగుంద, అక్టోబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాల్లో భాగంగా జత టెంకాయలు రూ.100లకు విక్రయిస్తూ భక్తులను నిలువుదోపిడి చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం దేవరగట్టులో ఇనుప గొలుసు తెంపుట,గొరవయ్యల నృత్యం,స్వామి వారి కంకణ విసర్జన కార్యక్రమాల సందర్భంగా ఆంధ్ర,కర్ణాటక, తెలంగాణ,తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి లక్షకుపైగా భక్తులు హాజరయ్యారు. అయితే వచ్చిన భక్తులు శ్రీ మాలమల్లేశ్వర స్వామిని దర్శించుకోవడానికి టెంకాయలను కొనేందుకు వెళితే జత టెంకాయలు రూ.100లు చెప్పడంతో టెంకాయల నిర్వాహకులపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భక్తుడు మాట్లాడుతూ రూ.40లు జత టెంకాయలు ఉండగా ఇందుకు అదనంగా రూ.60లు పెంచి అమ్మితే అడిగేనాథుడే లేదని భక్తులు టెంకాయల నిర్వాహకులపై మండిపడ్డారు. ఇలా భక్తులను నిలువుదోపిడి చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భక్తులను దృష్టిలో ఉంచుకుని టెంకాయల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు.

## సమగ్రాభివృద్దే.. పాలన వికేంద్రీకరణ లక్ష్యం..!

**తుగ్గలి, అక్టోబరు 8, ప్రభాతవార్త :** పరిపాలన వికేంద్రీకరణతో రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని జడ్‌పిటిసి పులికొండ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ 75ఏళ్ల అభివృద్ధి అంతా హైదరాబాద్‌లోనే జరుగగా మిగతా ప్రాంతాలు వెనుకబడిపోయాయన్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా రాష్ట్ర విభజన జరగడంతో రాయలసీమ ప్రాంతం అంత అన్ని విధాలుగా నష్టపోయారన్నారు. గతంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండ అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే పాలన వికేంద్రీకరణ అవసరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన వికేంద్రీకరణ దిశగా అడుగులు వేస్తుంటే నారా చంద్రబాబునాయుడు అండ్ కో మాత్రం అడ్డుకుంటుందన్నారు. వికేంద్రీకరణపై టిడిపి దుష్ప్రచారం చేస్తుందన్నారు. జరిగిన తప్పిదాలు మళ్లీ జరుగకుండ తమ ప్రభుత్వం వికేంద్రీకరణకు నిర్ణయం తీసుకుందన్నారు. ఏదిఏమైనా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలంతా స్వాగతిస్తున్నారని అన్నారు.

## మన ఊరు-మనగుడి కార్యక్రమం

**పాణ్యం, అక్టోబర్08, ప్రభాతవార్త ;** ప్రముఖ శైవక్షేత్రం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి క్షేత్రంలో మన ఊరు– మనగుడి మన బాధ్యత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆలయ ఈఓ యం.రామక్రిష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్యస్వామి, నారాయణ స్వామి, సురేష్ శర్మల ఆధ్వర్యంలో నంద్యాల పట్టణానికి చెందిన మన ఊరు, మనగుడి, స్వచ్ఛంద బృందం అధ్యక్షులు శివకుమార్ సభ్యులు రాంప్రసాద్, భాస్కర్‌రెడ్డి, రవి ఆధ్వర్యంలో సుమారు 150 మంది సభ్యులు అందరూ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి పరిశుభ్రం చేశారు. రాజగోపురం, నాగులకట్ల, నాగలింగేశ్వరసామ్మిఇ ఆలయం నవగ్రహాలు, కట్ట, గర్భాలయము ద్వారములు, పరిసరం అంతయూ సొంతంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలకు రెండు క్షేత్రములు దర్శించి ఆలయాలను శుభ్రపరుస్తున్నట్లు తెలిపారు. అనంతరం మన ఊరు మన గుడి బృందం వారికి సేవను పురస్కరించుకుని వారికి అల్పాహారము, ప్రసాదము, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించారు. మెమెంటోలను అందజేశారు.మన ఊరు మనగుడి బృందం సభ్యులు రఘువీర్, రాధా ప్రసాద్, మారం శేషయ్య, సుబ్బారావు, వెంకటేష్, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం..

**ఎమ్మిగనూరు అక్టోబర్ 08 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక సెబ్ స్టేషన్ పరిధిలోని మంత్రాలయం మండలం పరుమానుదొడ్డి తాండా వద్ద శనివారం జరిగిన దాడులలో సుగాళి ఇంటి ఆవరణలో నాలుగు బాక్సుల కర్ణాటక మద్యం లభించినట్లు సెబ్ సిఐ జయరాం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. నాలుగు బాక్సుల నందు 180ఎంఎల్ కు సంబంధించి దాదాపు 192 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని సుగాళి రమేష్‌ను ఆరెస్ట్ చేయడం జరిగింది. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం, గంజాయి, నిషేదిత గుట్కాతో పాటు ఇతర మాదకద్రవ్యాలు అక్రమంగా రవాణా,తరలిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ మద్యం రవాణాపై ఎవరికైనా సమాచారం ఉంటే తమకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియచేశారు. ఈ దాడుల్లో ఎస్‌ఐ సోమశేఖర్ రావు, హెచ్‌సీలు గోపాల్, రబ్బాని, ఈసిలు నరసింహారెడ్డి, రామచంద్రులు పాల్గొన్నారు.

## ఎపీటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

– ఎపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎపీటీఎఫ్ అభ్యర్థి డా.శ్యామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి గెలుపుకు ప్రతిఒక్కరం కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎపీటీఎఫ్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాంబశివుడు, మాదవస్వామి అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలపై గళం విప్పి వారి సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం పాటుపడతానని మీరందరి సహకారం కావాలని ఆయన కోరారు. ఎపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మానవతా హృదయంతో స్పందించేవారని గతంలో గెలిచిన అభ్యర్థులు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో విమర్శలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. పశ్చిమ రాయలసీమ అభ్యర్థిగా కర్నూలు, కడప అనంతపురం జిల్లాలో ఉపాధ్యాయులందరు ఐక్యమత్యంతో అభ్యర్థిని గెలిపించుకునేందుకు కృషిచేస్తామని వారు పేర్కొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కత్తి గెలుపునకు కలిసి పోరాడుదాం

**నంద్యాల విద్య, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** కలిసి పోరాడితే విజయం తథ్యమని అందుకు సమైక్య ఉద్యమంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోతుల నాగరాజును గెలిపించుకునేందుకు సమన్వయంతో పోరాటం చేద్దామని ఎస్టీయు నాయకులు పేర్కొన్నారు. శనివారం నంద్యాల జిల్లా ఎస్టీయు భవన్, యూటిఎఫ్ భవన్‌లో ప్రత్యేక గెలుపుకోసం కార్యచరణ ప్రణాళికను రూపొందించుకున్నారు. ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజాంబేగ్, మౌలాలి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వినర్ నాగేంద్రకుమార్, మాజీ అధ్యక్షులు సుబ్బరాయుడుతో పాటు యూటిఎఫ్ నాయకులు ప్రసాద్, శ్రీనివాసులు, సత్యప్రకాష్, సుదాకర్ తదితరులు కలిసి ప్రణాళికను రూపొందించారు. వీరు మాట్లాడుతూ మోడల్‌స్కూల్స్, కెజిబివి, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు, బిఎడ్, డిఎడ్, వైద్య వంటి విద్యాసంస్థలన్నింటిని సందర్శించి ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రస్తుత ప్రమోషన్లలతో 100 శాతం పనిచేస్తున్న అర్హత గల ఉపాధ్యాయులచే పండిట్‌లకు, వ్యాయామ ఉపాధ్యాయులకు న్యాయం జరిగే విధంగాచూడాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తిరిగి హెచ్‌ఎంలను కలిసి వారి నుంచి ఫారం-18, 19 పత్రాలను అందరికి అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, రామిరెడ్డి, సోమయ్య, ప్రసాద్, నాగేంద్ర, తిరుపతయ్య, హెచ్‌ఎంలు గంగుల శ్రీనివాసరెడ్డి, సోమశేఖర్, మిద్దె తిరుపతయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జనసేవాదల్ కవాతుకు వేలాదిగా తరలిరండి

-ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యదర్శి రంగన్న

**కర్నూలు విద్య, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** అక్టోబర్ 14న విజయవాడలో జరిగే సిపిఐ 24వ జాతీయ మహాసభల బహిరంగసభకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యదర్శి జి రంగన్న విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ఆఫీసు బేరర్‌ల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 14న విజయవాడ మహానగరంలో లక్ష మంది విద్యార్థులు, యువకులు మహిళలు, కార్మికులతో సేవాదల్ రెడ్‌షర్ట్ కవాతు నిర్వహించి భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసభకు కర్నూలు జిల్లా నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈసభలకు 20 దేశాల నుంచి సౌహార్ధ సందేశం ఇవ్వడానికి విదేశాల నుంచి వస్తున్నారని అదేవిధంగా తెలంగాణ, కేరళ, తమిళనాడు, బీహార్, ఢిల్లీ, రాష్ట్ర ముఖ్యమంత్రులు, 29 రాష్ట్రాల నుంచి సిపిఐ ప్రతినిధి బృందం 1100 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, శ్రీరాములు గౌడ్, జిల్లా ఆఫీసు బేరర్స్ షాబీర్‌బాషా, థామస్, శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కంటి అద్దాల పంపిణీ

**బనగానపల్లెరూరల్, అక్టోబర్8, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని రోటరీ ఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవుకు మండల అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌రెడ్డి ఐ ట్రస్ట్‌ను సందర్శించారు.అనంతరం చల్లా రాజశేఖర్‌రెడ్డిని గాధంశెట్టి వేణుగోపాల్,గాధంశెట్టి రవికుమార్,రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వేముల మురళీకృష్ణ,రోటరీ క్లబ్ సెక్రెటరీ గద్దం వెంకట్రామిరెడ్డిలు ఆయనను శాలువ కప్పి సన్మానించారు.ఎప్పటిలాగానే రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుండా రవికుమార్,శ్రీరామ సుబ్రహ్మణ్యం,సముద్రాల చక్రపాణి,బచ్చు రమేష్,బలరామ్,ఆర్కే సత్యం,ది రిటైల్ మండి మర్చంట్ అసోసియేషన్ సెక్రటరీ జి.వి.కృష్ణ,రోటరీ క్లబ్ సభ్యులు,మండి మర్చంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను నినాదిస్తూ.. ముస్లిం సోదరుల ర్యాలీ

**బేతంచెర్ల, అక్టోబర్8, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని(మిలాదునబీ) పురస్కరించుకుని శనివారం ముస్లిం సోదరులు పట్టణంలోని పురవీధుల గుండా ప్రవక్త ప్రవచనాలను నినాదిస్తూ ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని జెండాపేట నుండి పాతబస్టాండ్,కొత్తబస్టాండ్,హనుమాన్‌నగర్,సంజీవనగర్ కాలనీల మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు.ప్రతిఒక్కరు మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను అనుసరిస్తూ జీవనం సాగించాలని మండల ఖాజీ నూర్ అహమ్మద్ పిలుపునిచ్చారు. ముస్లిం పెద్దలు ముర్తుజావలి, వైస్ ఖాజా హుస్సేన్,పలువురు ప్రముఖులు,అధిక సంఖ్యలో ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## పేద యువతుల వివాహానికి జగనన్న తోడ్పాటు

– జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వైసీపీ శ్రేణులు

**బేతంచెర్ల, అక్టోబర్8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద కుటుంబాల్లోని యువతుల వివాహాలకు తోడ్పాటునందించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణమస్తు పథకానికి శ్రీకారం చుట్టారని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ ఛైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి,వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,ముర్తుజావలి,గూని నాగరాజులు అన్నారు.స్థానిక వైసీపీ కార్యాలయం నందు జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు.దేశంలోనే ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని వారన్నారు.ప్రతిపక్షాలు జగన్‌కు లభిస్తున్న ప్రజా ఆదరణను ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ పథకాలే మీకు శ్రీరామరక్ష-కాటసాని

**కోవెలకుంట్ల, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే మీకు శ్రీరామక్ష అని యంయల్ఎ కాటసానిరామిరెడ్డిపశ్చిమరాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నుపూస రవీంద్రారెడ్డికి చెప్పారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజక వైసిపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నుపూస రవింద్రారెడ్డి గడప గడపలో ఉన్న యంయల్ఎ కాటసాని. రామిరెడ్డిని కలిసి తనకు మద్దత్తు ఇవ్వాలని కోరారు.ఈసందర్బముగా అయన మాట్లాడుతూ మన ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటి నేరవేర్చిందని చెప్పారు. ముఖ్యంగా చదువుకున్న దాదాపు 2లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని చెప్పారు, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు ఎంతో మంది భట్ట భద్రులకు అవకాశాలు కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని చెప్పారు.అందుకే మన జగనన్న సంక్షేమ పలాలే మీకు శ్రీరామరక్ష అంటున్నాని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపి యన్‌జిఒ సంఘ ం రాష్ట్ర మాజీ ఉపాధ్యాక్షులు గువ్వల రామకృష్ణారెడ్డి,చిక్కేపల్లె ప్రసాదరెడ్డి ఉపసర్పంచి, పారిశ్రామికవేత్త అయిన జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి, పాల్గొన్నారు.

## అన్నా అవిటి వాడిని అదుకోరూ... ప్లీజ్



**కోవెలకుంట్ల, అక్టోబరు 8, ప్రభాతవార్త :** అన్నా అవిటివాడిని పించను ఇప్పించి అదుకోవాలని అమడాల్లో ఓ అవిటి వ్యక్తి యంయల్ఎ కాటసానిరామిరెడ్డి ముందు వాపోయారు. శనివారము నియోజక వర్గంలోని అమడాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమము సర్పంచు బాలమద్దిలేటి అద్వర్యంలో నిర్వహించారు. ఇందులో యంయల్ఎ కాటసానిరామిరెడ్డి పాల్గొన్నారు.,ఈసందర్బముగాఅయనకు గ్రామ ఎస్సి కాలనీ అనంభములోనే కార్యకర్తలు ఘన స్వాగతము పలికారు అనతంరము అయన వార్డులో పర్యటిస్తుండగా ఓ వికలాంగ వ్యక్తి అయన ముందు నిలబడి అన్నా ప్రమాదములో రోడ్డు విరిగింది. అయితే తనకు వికలాంగ పించను రావడము లేదని దానిని ఇప్పించి ఈ అవిటి వాడిని అదుకోవాలని కోరారు. దీనికి స్పందించిన కాటసాని.అక్కడే ఉన్న సచివాలయ వెల్ఫేరు అదికారిని పిలిపి ంచి విషయం అడిగారు. అయన ఏదో చెప్పబోతుండగా అవి అన్ని పక్కన పెట్టండి ఈయనకు పించను వచ్చే మార్గం వెంటనే చెప్పటాలని అదేశాలు జారీ చేశారు.

## ఘనంగా జపమాలమాత వేడుకలు

**ఆదోనిలీగల్, అక్టోబర్08, ప్రభాతవార్త ;** పట్టణంలో కతోలిక చర్చి మండిగిరిలో శనివారం పరిశుద్ధ జపమాలమాత (మేరిమాత) వేడుకలు సాయంత్రం విచారణ గురువు రెవరెండ్‌ఫాదర్ కోలా విజయరాజు ఆధ్వర్యంలో చర్చిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ కోలా విజయరాజు మాట్లాడుతూ ఈ అక్టోబర్ మాసం జపమాల మాతకు సమర్పించబడినట్లు తెలిపారు. ప్రజలు ఈ మాసమంతా దైవభక్తితో ప్రజలు జపమాలమాత (మేరిమాత)ను కొనియాడాలన్నారు. ఆధ్యాత్మికభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇనామ్ భూములను కాపాడండి



అమ్మకానికి పెట్టిన మంగళి ఇనామ్ భూమి

**క్రిష్ణగిరి, అక్టోబర్8, ప్రభాతవార్త :** మండల పరిదిలోని పోతుగల్లు గ్రామపంచాయితిలోని ఎర్రబాడు గ్రామంలో 9.80 ఎకరంలలో మంగళి ఇనామ్ భూమి ఉన్నది. 910 సర్వే నెంబర్‌లో 5.36 ఎకరాల భూమి, 869 సర్వే నెంబర్‌లో 4.44 ఎకరాల భూమి ఉన్నది. ఈ భూమిని ఆగవేళి గ్రామానికి చెందిన సురేంద్రనాథ్ అనే వ్యక్తి ఆన్‌లైన్ చేయించుకొని పాసుపుస్తకాలు పొంది 1999 సంవత్సరం సొసైటి బ్యాంకు నందు 25వేలు అప్పు తీసుకున్నారు. 2016 సంవత్సరం ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంకు నందు 8.82లక్షల రూపాయలు అప్పు తీసుకున్నాడు. ఈ పొలంలను ఇతరులకు అమ్మడానికి అమ్మడానికి బేరం పెట్టడంతో గ్రామస్తులకు సమాచారం తెలిసి పొలాన్ని అమ్మ కుండా అడ్డుకున్నారు. గ్రామానికి ఇనామ్‌గా ఉన్న పొలంలో అక్రమంగా ఆన్‌లైన్ చేయించు కొని దానిపైన అప్పుతీసుకోవడమే కాక దీనిని అమ్మకానికి పెట్టడమం ఏమిటని గ్రామస్తు ప్రశ్నిస్తున్నారు. అన్యాక్రాంతమైన ఈ భూమిని తిరిగి గ్రామానికి స్వాదీన పరిచి ఈ భూమిపై ఎలాంటి క్రయ విక్రయాలు జరుగకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమన్న, నారయణరెడ్డి, జయరాముడు, స్వామిరెడ్డి, రామశేషులు, వెంకటేశ్వర్లు, రామదాసు, చిన్నజయన్న తదితరులు కోరారు.

# చెత్తపన్ను మీద పెట్టిన దృష్టి పిచ్చికుక్కల తరలింపులో దృష్టిపెట్టరా?

**-పట్టణంలో పందులు, కుక్కలు, పశువులు స్వైర విహారం**

**- పట్టించుకోని అధికారులు -టిడిపి నాయకులు**

**నంద్యాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో పశువులు, పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదా అంటూ టిడిపి పట్టణశాఖ అధ్యక్షులు కలీల్, కౌన్సిలర్లు మాబువలి, జైనాబి, శ్రీదేవి, బిసి సెల్ నాయకులు గోవిందనాయుడులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో చాంద్‌బడాలో పిచ్చికుక్కల దాడిలో తృటిలో ప్రాణపాయం నుంచి తప్పించుకున్న నాలుగు సంవత్సరాల చిన్నారి బాలిక అయేషను అసుపత్రికి వెళ్లి టిడిపి పరమార్శించారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అదేశాల మేరకు పట్టణంలోని పలువురు టిడిపి కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి ఆసుపత్రి ప్రాంగణం ఎదుట నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. గత నాలుగు నెలల నుంచి నంద్యాల్లో కుక్కలబెడద తీవ్రంగా ఉందని మున్సిపల్ సమావేశాల్లో పేర్కొన్నప్పటికి ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ పట్టించుకున్న పాపాన పోలేదని వారు అరోపించారు. మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది చెత్తపన్ను వసూలు మీద పెట్టిన శ్రద్ధ పిచ్చికుక్కల తరలింపులో పెట్టలేదని దుయ్యబట్టారు. పట్టణంలో రోడ్లమీద పశువులు అడ్డదిడ్డంగా ఉండడంతో వాహనదారులు అనేక ప్రమాదాలకు గురైన సంఘటనలున్నాయన్నారు. పందులు, కుక్కలు రోడ్లమీద స్వైర విహారం చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం విశేషమన్నారు. మరికొందరి ప్రాణాలు పోకముందే ఈసమస్యను తీవ్రంగా పరిగణించి పరిస్కరించాలని టిడిపి నాయకులు కోరారు. తిమ్మయ్య, సుబ్బరాయుడు, మాజీ కౌన్సిలర్లు, ప్రస్తుత వార్డు మెంబర్లు, ఇన్‌చార్జీలు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా అసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

# సర్పంచులను అరెస్టు చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటు

**నందికొట్కూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** కేంద్రం 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయితీలకు కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించడం దారుణమని, నిధులను అడిగిన సర్పంచులను అరెస్టు చేయడం సిగ్గుచేటని సి.పి.యం.నాయకులు విమర్శించారు. శనివారం స్తానిక కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్ళి డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ నాయకులు ఎం.నాగేశ్వరరావు, బాస్కర్‌రెడ్డి, పి.వెంకటేశ్వర్లు, పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతు కేంద్రం గ్రామ పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.8వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిందని, భారత రాజ్యాంగంలోని 73,74 ఆర్టికల్ ప్రకారం గ్రామ పంచాయితీల అభివృద్ధికి ఆర్థి సంఘం నిధులు కేటాయించాల్సి ఉండగా ఆనిధులను పక్కదారి పట్టించి గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టక పోవడం, పారిశుధ్యలోపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చివరికి పారిశుధ్య కార్మీకులకు జీతాలు కూడ ఇవ్వడంలేదని వారు ఆరోపించారు. గ్రామ ప్రధమ పౌరుడుగా ఎన్నికైన సర్పంచులు నేడు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని, రాష్ట్ర పంచాయితీరాజ్ కార్యాలయానికి నిధులు అడిగేందుకు వెళ్ళిన సర్పంచులను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధాక్షిణ్యంగా పోలీసుల ద్వారా నెట్టించి అరెస్టు చేసి స్టేషన్లకు తరలించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోతే సర్పంచులకు మద్దతుగా సిపిఎం పార్టీ ఆంధోళన కార్యక్రమం చేపడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెస్తరాజు, గోపాలక్రిష్ణ, ఆంజినేయులు, ఓబులేష్, జయ తదితరులు పాల్గొన్నారు.



డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

# పెండింగ్ చలానాల వసూలుకు పోలీసుల స్పెషల్ డ్రైవ్



పెండింగ్ చలానాలు వసూలు చేస్తున్న పోలీసులు

**తుగ్గలి, అక్టోబరు 8, ప్రభాతవార్త :** వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాల వసూళ్లకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది. మండల కేంద్రమైన తుగ్గలి పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మల్లికార్జున, ఏఎస్ఐలు నరసప్ప, మాధవ స్వామిలతో పాటు తన సిబ్బందితో కలిసి పెండింగ్‌లో ఉన్న చలానాల చెల్లింపునకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పెండింగ్ చలానాలు చెల్లింపునకు ఫోన్ పే, పేటిఎం, గూగుల్ పే ద్వార లేదా మీసేవ, ఈసేవలో కూడ పెండింగ్ చలానాలను చెల్లించవచ్చునని సూచించారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన రికార్డులను కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు పాటించి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మినారాయణ, కానిస్టేబుల్ షబ్బీర్‌భాష, అనిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# తెర్నేకల్ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు



గ్రామంలో పర్యటిస్తున్న అధికారులు, సర్పంచ్

**దేవనకొండ, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో యామిని అనే 6సం॥ల అమ్మాయికి డెంగ్యూ వ్యాధి సోకినట్లు మలేరియా సబ్‌యూనిట్ అధికారి సాయి బాబా తెలిపారు. డెంగ్యూ వ్యాధి కేసు నమోదు కావడంతో గ్రామంలో సర్పంచ్ అరుణ్‌కుమార్ ఆద్వర్యంలో దోమల నియంత్రణ కొరకు అబ్బాట్ మరియు పెరిత్రియంతో మందుతో స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా, గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్‌లు మాట్లాడుతూ గ్రామ ప్రజలు రోగాల బారిన పడకుండ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే వైద్య సిబ్బంది గ్రామంలోని కొన్ని వీధులకు వెళ్లి సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాముడు, సిహెచ్ఓ భాగ్యలక్ష్మి, ఎంపిహెచ్ఎస్ శ్రీధర్, ఉమాదేవి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వం నమోదును ప్రారంభించిన టీడీపీ ఇన్‌చార్జి



**కౌతాళం, అక్టోబర్08, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకు ఒద గ్రామంలో జరిగిన ఓబులాపురం, తిమ్మాపురం గ్రామాల ముఖ్యనాయకులలో టీడీపీ పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ గోతులదొడ్డి ఉలిగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్ర మానికి మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాల కుర్తి తిక్కారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ టీడీపీ నాయకులు, అధినేతచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు చేపట్టడం జరిగిందన్నారు. సభ్యత్వం 32 వేలు ఉంటే ఈసారి కనీసం 50 వేల సభ్య త్వం చేయాలన్నది అధినేత లక్ష్యమన్నారు. నాయకులు అంద రూ గ్రామ గ్రామాన తిరిగి సభ్యత్వం చేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు కూడా రావడంతో చదువుకున్న వారికి ఎన్నికల పట్ల, ఓటు హక్కు పట్ల అవగాహన కల్పించాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఓటు హక్కు లేకుండా చేస్తున్నారని ఆధార్‌కార్డు అనుసంధానం చేస్తామని చెప్పి చాలామంది ఓటర్ కార్డు తీసేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కట్టడి చేయాలన్నారు. రోడ్లు కూడా అధ్వానంగా ఉన్నాయని, ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. చెరువులను తలపించే విధంగా రోడ్లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నబసప్ప, సురేష్‌నాయుడు, అడివప్పగౌడ్, సాయిబాబా, కొట్రేష్‌గౌడ్, సుల్తాన్, కురుగోడు, కురువ వీరేష్, వెంకటరెడ్డి, సత్యరాజ్, డాక్టర్ రాజానంద్, రహమాన్, రాజబాబు, ఉరుకుంద సర్పంచ్ మంజు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు వెంకటేశ్వర్లు మృతి



ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్న జడ్పిటిసి విరుపాక్షి

**ఆస్పరి, అక్టోబరు 8, ప్రభాతవార్త :** సీనియర్ పాత్రికేయులు ఆంధ్రభూమి విలేకరి వెంకటేశ్వర్లు(55)అనారోగ్యంతో శనివారం మరణించారు. వెంకటేశ్వర్లు గత 20ఏళ్లకు పైగా ఆస్పరి మండల విలేకరిగా వివిధ పత్రికల్లో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో భాద పడుతున్నాడు. ఆయనకు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆదివారం ఆస్పరిలో అంత క్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. **పలువురు ఆర్థిక సహాయం :-** సీనియర్ పాత్రికేయులు ఆంధ్రభూమి విలేకరి వెంకటేశ్వర్లు మృతిచెందిన వార్త తెలుసుకున్న పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిప్పగిరి జడ్పిటిసి విరుపాక్షి రూ.10వేలు, జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర రూ.5వేలు, సొసైటీ సిఈఓ అశోక్‌నాయుడు రూ.5వేలు, కర్నూలు, ఆస్పరి, ఆలూరు పాత్రికేయులు రూ.22,100లు మృతుని భార్యసరోజ, కుమారుడు సాయిలకు ఆర్థిక సహాయంగా అందచేసి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెంకటేశ్వర్లు కుటుంబానికి అండగా ఉంటామని ఏపియుడబ్ల్యుజె జిల్లా నాయకులు సుంకన్న, చంద్రమోహన్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యుజె నాయకులు కృష్ణ, తిమ్మన్న, ఈరన్న, నాగన్న, వెంకటేష్, శివ, శీను, గోపాల్, వీరేష్, రూపామోహన్, శ్రీనివాసులు, రూబిన్, మురళీలు పాల్గొన్నారు.

# తపనతో చదివితే దేనినైన సాధించవచ్చు : కలెక్టర్ రంజిత్‌బాషా




సన్మాన సభలో మాట్లాడుతున్న క్రిష్ణాజిల్లా కలెక్టర్

**నందికొట్కూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** విద్యార్థులు తపనతో చదివితే దేనినైన సాధించవచ్చునని వారిని తల్లిదండ్రులు ఆదిశగా ప్రోత్సాహించాలని క్రిష్ణా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. 1975లో నందికొట్కూరులో జన్మించి స్తానిక ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ అనంతరం ఇతర ప్రాంతాలలో ఉన్నత చదువులు చదివి క్రిష్ణా జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న పి.రంజిత్‌బాషాకు ఆయన మిత్ర బృందం శనివారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన, ఆర్టీసీ బాబు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జ్యోతిప్రజ్వలన అనంతరం కలెక్టర్ మాట్లాడుతు ఆనాడు ఎలాంటి వసతులు లేకున్న అధ్యాపకుల, స్నేహితుల ప్రోత్సాహం అంతే కాక పోటీతత్వం, ఒక ఆశయంతో చదవడం జరిగిందని, నాడు పీజి వరకు రూ.5వేలతో చదివామని నేడు ఆ పరిస్థితులు లేవన్నారు. ప్రతి ఒక్క రు ఏదో ఒక ఆశయంతో చదవాలని ఆయన సూచించారు. తన తల్లి ఎంతో కష్టపడి చదివించిందని, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జనరల్ మేనేజర్‌గా, పోష్టుమాస్టర్ సౌత్ ఏపి రీజినల్ అడ్మినిస్ట్రేషన్‌గా ఆఫీసర్‌గా, ఆర్డీఓగా పనిచేశానని, ప్రస్తుతం క్రిష్ణా జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్నానన్నారు. నందికొట్కూరు అభివృద్ధికి తన పరిధిలో పూర్తి సహాయ సహాకారాలు అంధిస్తానని, అలాగే జూనియర్ కళాశాల అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానన్నారు. విద్యార్థులు క్రీడారంగానికి కూడ కొంత సమయం కేటాయించాలని తనకు క్రికెట్ ఆట చాల ఇష్టమని ఆయన తెలిపారు. నేడు ఇంత మంది స్నేహితులు, శ్రేయోభిలాషుల మధ్య ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం చాల అదృష్టంగా బావిస్తున్నాని తెలిపారు. అనంతరం ఆయనకు సర్వమత పెద్దలు ప్రార్థనలు చేసి ఆశీర్వదించగా, మిత్ర బృందం, ఆర్యవైశ్య బృందం, పట్టణంలోని ప్రముఖులు ఆయనకు దుశ్శాలువలతో పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపి రీజినల్ ఫైర్ ఆఫీసర్ ఐ.పి.యస్. స్వామి, తహాసిల్దార్ రాజశేఖర్ బాబు, ప్యాపిలి యం.పి.డి.ఓ.ఫజుల్‌రహామాన్, శ్రీనంది కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్, శ్రీసాయిరాం కళాశాల అధినేత సుధాకర్‌రెడ్డి, బసిరెడ్డి డిగ్రీ కళాశాల యాజమాన్యం సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ కాళ్ళూరి శివప్రసాద్, కౌన్సిలర్లు, సి.పి.యం. సి.పి.ఐ. నాయకులు, స్తానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కలెక్టర్‌తో ప్రజా సంఘాల నాయకులు

# రోస్టర్ కం మెరిట్ విధానంలో పదోన్నతులు చేపట్టాలి



అధికారులకు వినతిపత్రం ఇస్తున్న ఎసీ్స, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం

**నంద్యాల విద్య, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** నేటి నుంచి జరిగే పదోన్నతుల్లో రోస్టర్ కమ్ మెరిట్ విధానంలో క్యాడర్స్ స్ట్రేంత్ ప్రకారం పదోన్నతులు చేపట్టాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తేనె సాయాబాబా, మేకల సుబ్బన్నలు కోరారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలో ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు గ్రేడ్-2, పాఠశాల సహాయకులు పదోన్నతులు ప్రభుత్వం నిర్దేశించిన నిబందనల మేరకు నిర్వహించాలని పేర్కొనా్నరు. ప్రభుత్వ ఉత్తర్వులు 5 ప్రకారం పదోన్నతుల పోస్టుల యందు కూడ ప్రభుత్వంలోని అన్ని శాఖల్లోని అన్ని క్యాటగిరి పోస్టుల్లో 15 శాతం ఎస్సీలకు, 6 శాతం ఎస్టీలకు 3శాతం వికలాంగులకు రిజర్వుచేయబడిందని పేర్కొన్నారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీ, పిహెచ్‌సి క్యాటగిరిలో అర్హులు దొరక్కపోతే రోస్టర్ పాయింట్ ప్రకారం నిర్వహించాలన్నారు. ప్రభుత్వం ఈనిబంధనలు పాటించాలని వారు కోరారు. డిఎస్సీలో సెలెక్టు కాబడిన వారందరు డేట్ అఫ్ జాయినింగ్‌తో సంబంధం లేకుండా పదోన్నతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 2021లో డిసెంబర్‌లో జరిగిన పదోన్నతుల్లో ఆగిపోయిన రోస్టర్ పాయింట్ నుంచి ఇప్పుడు పదోన్నతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలతో కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా డిఇఓ కార్యాలయంలో ఎడి సామేల్‌పాల్‌కు వినతిపత్రం ఇచా్చరు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయూ నాయకులు

**ఆదోనిటౌన్, అక్టోబర్08, ప్రభాతవార్త ;** ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో ప్రభుత్వం పారదర్శకత చేపట్టాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ నరసింహులు కోరారు. ఈ మేరకు శనివారం ఆదోని మండల అధ్యక్షుడు సుంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు ఎలా చేపడతున్నారో స్పష్టత ఇవ్వాలన్నారు. పదోనన్తఉలు ఇచ్చిన వెంటనే జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వాలన్నారు. అలాగాకుండా బదిలీల తర్వాత పదోన్నతులు పొందిన వారికి జాయినింగ్ ఆర్డర్స్ ఇస్తామని ప్రభుత్వం చెప్పడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ నాయకులు గోపాల్, నాగప్రసాద్, మహాదేవప్ప, రామాంజనేయులు, శ్రీనివాసులు, హనుమన్న, నూర్‌అహ్మద్, భాస్కర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆవులను తమ ఆధీనంలో ఉంచుకోవాలి

**బనగానపల్లె, అక్టోబర్7, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఆవుల యజమానులు ఆవులు రోడ్ల పైకి రాకుండా వారి ఆధీనంలో ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని బనగాపల్లె పోలీసులు సూచించారు. ఈ మేరకు బనగానపల్లె ఎస్ఐ పి.రామిరెడ్డి మాట్లాడుతు కొంత మంది ఆవుల యజమానులు తమకు సంబంధించిన ఆవులను ఇష్టానుసారంగా రోడ్ల మీదకు వదిలేస్తున్నరన్నారు. దీని వల్ల రోడ్ల మీద వెళ్లే వాహనదారులకు, స్కూల్‌కు వెళ్లే చిన్నారులకు, పాదచారులకు, వృద్ధులకు, ముఖ్యంగా ఆసుపత్రి దగ్గర ఉండే రోగులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. కావునా దయచేసి ఆవుల యజమానులు మీ ఆవులను రోడ్ల మీదకు వదలకుండా తమ తమ ఆధీనంలో ఉంచుకోవాలని ఎస్ఐ రామిరెడ్డి సూచించారు. లేనియెడల సదరు ఆవుల యజమానుల పై ఆరునెలల జైలుశిక్ష లేదా రూ.1000ల జరిమానా లేదా రెండు విధించడం జరుగుతుందని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ల సమావేశం

**బనగానపల్లెరూరల్, అక్టోబర్7, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వేయర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ తగు సూచనలు డిజిటల్ సర్వేయర్లకు ఇచ్చారు. భూముల కొలతలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా కొలతల విషయంలో చాలా జాగ్రత్తలు వహించాలని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలు పెండింగ్‌లో లేకుండా చూడాలని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గీతపద్మా, మండలంలోని సర్వేయర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సజ్జలకు ఆర్‌జెఎఫ్ వినతి

**కర్నూలు విద్య, అక్టోబరు 8, ప్రభాతవార్త :** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం (ఆర్‌జెఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు బత్తిన నవీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గౌరవ సలహాదారులు వి నరేంద్రకుమార్, ట్రెజరర్ సర్దార్ భాష, ఉపాధ్యక్షులు ఎస్ నాగరాజు, ఎస్ ఏ భాష, జాయింట్ సెక్రటరీలు రాజేంద్రప్రసాద్, బి సుజన్న, మీడియా కన్వీనర్ షరీఫ్, కమిటీ మెంబర్స్ అశోక్‌కుమార్, నాగేంద్రల ఆద్వర్యంలో శనివారం స్థానిక అతిథి గృహంలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. స్థానిక పత్రికల జర్నలిస్టుల అక్రిడిటేషన్ రెన్యువల్ (పునరుద్దరణ) చేయాలని, జర్నలిస్టుల హక్కులు పరిరక్షించాలని వినతిపత్రంలో పేర్కొనా్నరు. అక్రెడిటేషన్ల రెన్యువల్ చేయనందువలన 60శాతం ఫీజు రాయితీని జర్నలిస్టు పిల్లలు చదువు కోల్పోయి చదువులు మద్యలో ఆగిపోయే పరిస్థితి ఉందని, అందువల్ల అక్రిడిటేషన్ రెన్యువల్ చేయాలని కోరారు. దీనికి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించడం హర్షణీయమని నాయకులు పేర్కొన్నారు.

# యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డికి సతివియోగం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని మీరాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, యాగంటి దేవస్థానం పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి సతీమణి తోట కుమారి(50) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆమె మృతదేహానికినివాళులర్పించారు. అనంతరం తోట బుచ్చిరెడ్డిని పరామర్శించి ఆయనకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ తోట బుచ్చిరెడ్డికి చేదోడువాదోడుగా ఉంటున్న ఆయన సతీమణి అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆమెలేని లోటును ఎవరు తీర్చలేరని ఆయనకు దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలన్నారు. తోట కుమారి ఆకస్మిక మృతితో మీరాపురం గ్రామ ప్రజలు, బంధువులు శోకసంద్రంలో మునిపోయారు. పారి శ్రామికవేత్త, యాగంటి ఆలయ మాజీ చైర్మన్ దొనపాటి యాగంటిరెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, టంగుటూరు శీనయ్య, యాగంటి ఆలయ మాజీ చైర్మన్ బత్తుల బాలిరెడ్డి, బత్తుల మల్లేశ్వరరెడ్డి, కేజీఆర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ రామచంద్రారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు పసుపల జనార్ధన్‌రెడ్డి, వై.మనోహర్‌రెడ్డి, కైప ప్రతాపరెడ్డి, అంబటి రవిరెడ్డి, టంగుటూరు వంగల సురేష్ కుమార్‌రెడ్డి, గాలి హనుమంతరెడ్డి, లింగాల పెద్దశివారెడ్డి, జిల్లెల్ల శివరామిరెడ్డి, అల్లె సురేష్‌రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, పసుపల సర్పంచ్ మోహన్‌బాబు, చిన్నరాజుపాలెం ఈశ్వర్‌నాయక్, నందివర్గం మెటికెల నారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, రామతీర్థం సర్పంచ్ సురేష్, కొత్తపేట వెంకటసుబ్బారెడ్డి, రమణ, హనుమాన య్య, బసప్ప, మిట్టపల్లె కాటసాని రామకృష్ణారెడ్డి, కాపులపల్లె వెంకటేశ్వర్లు, కొత్తపేట సర్పంచ్ గోరంట్ల వెంకటరమణ, రమణారెడ్డి, పాతపాడు సుబ్బారెడ్డి, చిన్నస్వామి, శివశంకర్‌రెడ్డి, కసిరెడ్డి కొండారెడ్డి, సాధుకొట్టం కె.శ్రీనివాసులు, వెంకటాపురం తూర్పింటి శ్రీనివాసరెడ్డి, అప్పలాపురం అశోక్‌కుమార్‌రెడ్డి, విఠలాపురం వీరారెడ్డి, యాగంటిపల్లె బండి పుల్లారెడ్డి, జోలాపురం శ్రీరాముల శివారెడ్డి, శ్రీరాముల శ్రీనివాసులు, చెర్లోకొత్తూరు మాజీ సర్పంచ్ నాగశేషుడు, కటికవానికుంట, ఫతేనగరం గ్రామాల ప్రజలు తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన మన జగనన్న

అమడాల(కోవెలకుంట్ల)అక్టోబరు 8,ప్రభాతవార్త : మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిత్యము ప్రజలకు కోసం తపించి కష్టపడతున్నాడాని అందుకే మీరు అయనకు మరొక సారి అవకాశము కల్పిస్తే మీరు మనందరము బాగుంటామని యంయల్ఎ కాటసాని,రామిరెడ్డి కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా శనివారము ఉదయము నియోజకవర్గంలోని అమడాల గ్రామంలో సర్పంచు బాలమద్దిలేటి అద్వర్యంలో కాటసానివార్డుల్లో పర్యటించారు. ఈసందర భ్రముగా అయన వీదుల్లో కలియ తిరుగుతూ మీకు వృదాప్యపించను వచ్చిందా, అలాగే వితంతువు, వికలాంగుల, చేయూత. అమ్మవడి, చేనేత రైతు భరోసా అందిందా అంటు ప్రజలతో మమేకము అయ్యారు. అలాగే ఎస్సికాలలోని విద్యుత్ మేయిన్ లైన్ ఇళ్లమీద వెళ్లడముతో నిత్యము భయంగుపెట్లో బ్రతుకుతున్నామని కాలనీ వాసులు యంయల్ఎ దృష్టికి తీసుకుని రావమడు జరిగింది.దీనితో అక్కడే ఉన్న ఎఈ సుబ్రమన్యముతో అయన చర్చించారు. అయితే అయన ఏదో చెబుతుండగా అవి అన్ని వద్దు ఎన్ని రోజుల్లో లైన్ ఇక్కడనుండి తీస్తావు చెప్పాలన్నారు. దీనికి ఎంత డబ్బులు ఖర్చు అవు తుంది. ఎవరితో మాట్లాడాలి చెప్పాలన్నారు. వార్డులో పర్యటిస్తుండగా మురికి కాలువ ప్రస్థావన రావడము త్వరలో దానిని పూర్తి చేయిస్తానని చెప్పారు. మన ముఖ్యమంత్రి మీ కష్టాలను స్వయంగా చూసి తీర్చాలనే మమ్ములను గడప గడపకు పంపారని ఎవరు అదౌర్యపడాల్సిన అవసరమే లేదన్నారు. మీకు సంక్షేమ పలాలు ఎలా అందు తున్నాయని వాటి గురించి ఏదైన ఇబ్బందులుంటే చెప్పాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా వైయస్అరిసి ప్రచార కార్యాదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, కర్రహర్శవర్ధనరెడ్డి,గ్రామనాయకుడు శంఖరయ్య, బివినాగార్జునరెడ్డి కోవెలకుంట్ల ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి, మండల కన్వినరు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి,బాస్కరరెడ్డి, సంఘం సుదాకరరెడ్డి,యంపిటిసి విజయకుమారువెలగటూరు సర్పంచు సుదాకరరెడ్డి,చిక్కెపల్లె ప్రసాదరెడ్డి,చిన్నకొపెర్ల రఘునాదరెడ్డి, వల్లంపాడు పెద్దరామిరెడ్డి యంపిడిఓ మహమ్మద్‌దౌలా,ఎడిఎ నిరంజన్, ఈఓపిఅర్డి రాదిక, తదితరులు పాల్గొన్నారు.



అమడాలోనివీదులో సర్పంచు బాలమద్దిలేటితో కలిసి పర్యటిపస్తున్న కాటసాని

## ఎన్ని కుయుక్తులు పన్నినా టిడిపి గెలుపును ఆపలేరు..!



- కెసిఆర్ ఆటలు ఇక్కడ సాగవు..
- సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు

ఆదోని,అక్టోబరు 8,ప్రభాతవార్త : 2024ఎన్నికల్లో ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా తెలుగుదేశం పార్టీ గెలుపును ఆపలేరని సీనియర్ న్యాయవాది ,బిసి,వాల్మీకి సంఘాల నాయకుడు వీరన్ననాయుడు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. వైసిపి ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజలకు ఉపయోగపడే పనులు ఒక్కటి కూడ చేయలేదన్నారు. ఇక జనసేనతో బిఆర్ఎస్ అడుగులు వస్తుందని,ఏపిలోనూ టిడిపికి చెక్ పెట్టాలని కెసిఆర్ సన్నాహాలు చేస్తున్నారని కెసిఆర్ ఆటలు ఇక్కడ సాగవని ఎవరు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా..ఎన్ని కుయుక్తులు పన్నినా తెదేపా గెలుపును అడ్డుకోలేరన్నారు. పెట్రోల్,డీజిల్, బస్సు చార్జీల పెంపు,నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. త్వరలోనే వైసిపికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అలాగే తెదేపా అధిష్టానం,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశిస్తే ఆలూరు నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నానని ఆయన తెలిపారు.

## మాకు న్యాయం చేయండి మహాప్రభో..



ధర్నా నిర్వహించిన బాదితులు

ఎమ్మిగనూరు, అక్టోబర్ 08 ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణంలోని షాదికాన సమీపంలో సర్వే నంబర్ : 181-ఏ 115 సి నందు 13 కుటుంబాలకు కావల్సిన భూమిని కబ్జా చేశారని మా స్థలాన్ని మాకు అప్పగించాలని బాదితులు శనివారం తమ స్థలాల నందు దీక్షకు కూర్చోని మాకు న్యాయం చేయండి మహాప్రభో అని వేడుకున్నారు. ఈసంధర్బంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి నుంచి 13 కుటుంబాలు స్థలాలను కబ్జాకు గురికాకుండా కాపాడుకుంటు వచ్చాము. అయితే తీరా గుట్టుచప్పుడుగా కబ్జా రాయుళ్ల మా స్థలాన్ని కబ్జా చేసి స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు. ఈ విషయంపై పలు మార్లు స్థానిక అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని బాదితులు వాపోయారు. మా ముత్తాతాల ఆస్తీ ఇచ్చే వరకు పోరాటం చేస్తామని పురుగు మందుల డబ్బాలతో నిరసన తెలిపారు. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారులు బాదితులను మాత్రం ఈ స్థలం నుండి వెళ్లకపోతే మీపై కేసులు నమోదు చేయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. అయితే శుక్రవారం ఎమ్మిగనూరుకు విచ్చేసిన ప్రభుత్వ ప్రదాన సలహాదారుడు సజ్జల రామకృష్ణ రెడ్డి కి కూడ మా స్థలాన్ని మాకు ఇప్పించాలని వినతి పత్రం కూడ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావున అధికారులు స్పందించి రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసిన మా స్థలాన్ని తిరిగి ఇప్పించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## పలువురిని పరామర్శించిన బీసీ ఇందిరారెడ్డి



బనగానపల్లెరూరల్,అక్టోబర్8,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన సోమన్నగారి మల్లికార్జునరెడ్డి గత కొన్ని రోజుల క్రితం వెన్నుముక దగ్గర భాగంలో శస్త్రచికిత్స చేయగా మరియు ప్రముఖ పారి శ్రామికవేత్త కేజీఆర్ విద్యాసంస్థల అధినేత కంకర గుర్రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రి నందు చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సోమన్నగారి ప్రసాదరెడ్డి,బండి మౌలేశ్వరరెడ్డి,ఆకుమల్ల పక్కీరారెడ్డి,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

- వ్యక్తికి గాయాలు

బండిఆత్మకూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త: మండలంలోని సంతజూటూరు గ్రామ సమీపంలో హిందుస్తాన్ పెట్రోల్ బంకువద్ద వెలుగోడు నుంచి నంద్యాల వైపు వస్తున్న కారు పెట్రోల్ బంకులో పెట్రోల్ నింపుకొని వెలుగోడు వైపు వెళ్తున్న బైకు ఎదురుగా రావడంతో కారులో ప్రయాణిస్తున్న వెలుగోడుకు చెందిన వారు బైకును తప్పించబోయి పక్కనున్న పొలంలోకి దూసుకుపోయిన కారు బైకుపై ప్రయాణిస్తున్న వ్యక్తి కిందపడడంతో గాయాలు అయ్యాయి.

## పెద్దన్న మృతికి నివాళులర్పించిన బీసీ ఇందిరారెడ్డి



పెద్దన్న భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ ఇందిరారెడ్డి

బనగానపల్లెరూరల్,అక్టోబర్8,ప్రభాతవార్త: నియోజకవర్గ పరిధిలోని సంజామల మండలం ముచ్చలపురి గ్రామానికి చెందిన ఈర్ల గుర్రప్ప యాదవ్ తండ్రి పెద్దన్న(80) అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్మన్ బీసీ ఇందిరారెడ్డి గ్రామానికి చేరుకుని పెద్దన్న భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## కంబగిరి స్వామి ఆలయ అభివృద్ధి నా బాధ్యత - ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి

- త్వరలోనే ఆలయానికి రోడ్డు వేస్తాం - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



శిలాఫలాకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి,ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే

అవుకు,అక్టోబర్8,ప్రభాతవార్త: అవుకు మండలంలో ఎర్రమల్ల కొండల్లో ఉదుము రూపంలో వెలసిన శ్రీ లక్ష్మి కంబగిరిస్వామి ఆలయ అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలియజేశారు.శ్రీ కంబగిరిస్వామి ఆలయానికి విడుదలైన రూ.2కోట్ల నిధులతో ఆలయ అభివృద్ధి పనులను చేపట్టడానికి శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి మరియు బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలతో కలిసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆర్థిక మంత్రి,ఎమెల్సీ,ఎమ్మెల్యేలకు ఆలయ మర్యాదలతో భజాభజింత్రీలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించారు.అనంతరం వారు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఉన్న ఆలయాలను అభివృద్ధి చేయడానికి మేం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.అలాగే ప్రాచీన ఆలయాలను అభివృద్ధి చేయడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కూడా ఆసక్తితో ఉన్నారని తెలియజేశారు.అదే విధంగా నంద్యాల జిల్లాలోని మద్దిలేటిస్వామి ఆలయం,కంబగిరిస్వామి ఆలయం,అహోబిలం,శ్రీశైలం మరియు మహానంది వంటి ప్రాచీనమైన ఆలయాలు ఎక్కువగా ఉండడం వల్ల వాటి యొక్క అభివృద్ధికి మేం కృషి చేస్తామని వారు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి మాట్లాడుతూ మా ఇంటి దైవం కంబగిరిస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడం నా బాధ్యతని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం ఇంతకు ముందు ఆలయ అభివృద్ధి కోసం చాలా మంది నాయకుల దగ్గర వెళ్లి తెలియజేయగా వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కృషి వల్ల ఆలయానికి రూ.2కోట్లు మంజూరయ్యాయని ఈ సందర్భంగా తెలియజేశారు. కంబగిరిస్వామి ఆలయం చాలా ప్రాముఖ్యమైన ఆలయమని స్వామివారిని దర్శించుకోవ డానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు రావడం వల్ల వారికి సదుపాయాలు కల్పించాలని తెలియజేశారు.ఆలయాన్ని దర్శించడానికి తెలంగాణ,కర్నాట క,ఆంధ్రప్రదేశ్ నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని ఈ మేరకు ఆలయ అభివృద్ధిని చేయడం వల్ల భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడరని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఆలయానికి రావడానికి రోడ్లకు టెండర్ వేయడం జరిగిందని త్వరలోనే ఈ రోడ్ల పనులను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.రాచర్ల నుండి ఆలయానికి రావడానికి రూ.3కోట్లతో పనులు ప్రారంభిస్తామని అదే విధంగా ఇస్రానాయక్ తండా నుండి ఆలయానికి రావడానికి రూ.6కోట్లతో టెండర్ వేయడం జరిగిందని ఈ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలియజేశారు.అనంతరం కంబగిరి స్వామి ఆలయాన్ని టూరిస్ట్ ఏరియాగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి,జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,ఏపీఎస్ఐడీఎస్ కర్రా గిరిజారెడ్డి,కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, ఎండోమెంట్ ఈఈ ప్రసాదరావు,అవుకు మండల ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి,కోపరేటివ్ సొసైటీ పర్సన్ ఇన్‌చార్జ్ చల్లా విజయ్‌భాస్కర్‌రెడ్డి,అవుకు ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, వైసీపీనాయకులుశ్రీనివాసరెడ్డి,జయచంద్రారెడ్డి,చల్లా విక్రాంత్‌రెడ్డి,కార్యకర్తలు మల్లు,విశ్వనాథరెడ్డి,వేటూరి రమణ,మందా రాంమోహన్,భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వీరులను స్మరించుకుందాం




పుస్తకాలను అవిస్కరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా, ప్రముఖులు

నంద్యాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త: స్వాతంత్ర్యం కోసం అనాడు బ్రిటిష్‌వారిని ఎదిరించి పోరాడి చరిత్రలో ఒక గొప్ప వ్యక్తులుగా నిలబడిన వారి వివరాలు, వారి పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని వారిని అదర్శంగా తీసుకోవాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వివేకానంద అడిటోరియంలో అఖీల భారత వడ్డె ఓబన్న సేవా సమితి అధ్వర్యంలో పుస్తకావిష్కరణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఇందులో రేనాటి వీరుడు అనే పుస్తకాన్ని రచయిత కల్వటాల జయరామరావు రచించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విప్లవం - వడ్డె ఓబన్న పుస్తకాన్ని రచయిత అచార్య తంగిరాల వెంకటసుబ్బారావు రచించిన పుస్తకాన్ని ప్రముఖ డాక్టర్ ఉదయశంకర్, వడ్డె ఓబన్న వీరగాథ పుస్తకాన్ని రచయిత ఎస్‌డివి అజీర్ రచించిన పుస్తకాన్ని బికు రామ్ జి ఇదాతే అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డె ఓబన్న, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నమ్మినబంటు అని వీరి బ్రిటీష్ ప్రభుత్వంతో పోరాడి యుద్దంలో వీరమరణం పొందారని కొనియాడారు మొట్టమొదటి ఉద్యమకారుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుస్తకాన్ని అవిష్కరించడం ఒక అదృష్ణంగాను ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును నామకరణం చేయడం గర్వించదగ్గ విషయమని శిల్పా పేర్కొన్నారు. అచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్ఫూర్తితో భారతజాతీయ ఉద్యమం కొత్త పుంతలు తొక్కిందని ఈఉద్యమంలో కుడిభుజంగా ఉన్న ఓబన్న ముందుకు తీసుకెళ్లారని కొనిడాయారు. వారి జీవితం నేటి తరానికి ఆదర్శమని అంతర్జాతీయ శాస్త్రవేత్త డా.రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ఈసందర భ్రంగా మూడు పుస్తకాలను ప్రముఖులు అవిష్కరించారు. ఈసందర్భంగా కవువులను సత్కరించారు. నవలా రచయిత శాంతినారాయణ, వడ్డె బాలనరసింహులు, పొదిలి నాగరాజు, అన్నెపురెడ్డి వెంకట్, కవులు అన్నెం శ్రీనివాసరెడ్డి, మాబాబాష, కొప్పుల ప్రసాద్, నరేంద్ర, నీలకంఠమాచార్య, రఫీ, సాహిత్యవేత్తలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## స్థానిక పత్రిక ఆక్రిడిటేషన్స్ రెన్యువల్ చేయండి - సజ్జలకు వినతి



కర్నూలు,అక్టోబరు 8, ప్రభాతవార్త : జర్నలిస్టు సమస్యలపై సజ్జలకు పాత్రికేయుల సంఘాలు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి కర్నూలు జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆయనను పలు జర్నలిస్టు యూనియన్లు కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు అదే విధంగా వినతిపత్రాలు సమర్పించారు. స్థానిక పత్రికల ఆక్రిడిటేషన్స్ రెన్యువల్ చేయలని కోరుతూ రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారుడు సజల రామకృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించినారు. ఈ సందర్భంగా రాయలసీమ జర్నలిస్ట్స్ ఫోరమ్ అద్యక్షులు,ప్రధాన కార్యదర్శి బత్తిన నవీన్,చంద్ర శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ స్థానిక పత్రికలు ,అక్రెడేటేషన్ రెన్యువల్ (పునరుద్ధరణ) చేయాలని కోరారు. పత్రికలో హాజరు శాతం 80 శాతం హాజరు విధానం తొలగించి , పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ నిదానము కొనసాగించాలని కోరారు , ప్రబుత్వం నుంచి ప్రకటనలు మద్దతు లేక ఎంతో కష్టంగా ఉందని తెలిపారు. .అక్రెడిటేషన్ లు రెన్యువల్ కానందువలన జర్నలిస్టు పిల్లల చదువులు మధ్యలో ఆగిపోయే పరిస్థితి ఉందని తెలిపారు.60 శాతం ఫీజు రాయితీని అక్రిడిటేషన్ రెన్యువల్ కానందు వల్ల తమ పిల్లల చదువు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఉందని పేర్కొన్నారు . దీనికి ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణ రెడ్డి సానుకూలంగా స్పందించి సాధ్యా సాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి ప్రకటనలు మద్దతు లేక ఎంతో కష్టంగా ఉందని వినతి పత్రంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం , గౌరవ సలహాదారులు వి నరేంద్ర కుమార్ , ట్రెజరర్ సర్దార్ భాష , ఉపాధ్యక్షులు ఎస్ నాగరాజు మరియు ఎస్ ఏ భాష , జాయింట్ సెక్రటరీలు రాజేంద్రప్రసాద్ , బి సుజన్న , మీడియా కన్వీనర్ డి షరీఫ్ మరియు కమిటీ మెంబర్స్ అశోక్ కుమార్ , నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీతోనే ప్రజల సంక్షేమం

పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



సంక్షేమ పథకాలను వివరిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

క్రిష్ణగిరి,అక్టోబర్8,ప్రభాతవార్త : వైసీపీ పార్టీతోనే ప్రజల సంక్షేమం సాధ్యమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నా రు.శనివారం వెల్దుర్తి మండల పరిదిలోని గువ్వలకుంట,లక్ష్మిపల్లె గ్రామాల్లో వైసీపీ గడప గడప కార్యక్రమంను చేపట్టినారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మేనిపెస్టోలో ఇచ్చిన ప్రతి మాటను తూచ తప్పకుండా అమలు చే సిన ఘనత మా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు.ప్రజలలోకి ప్రతి పథకంను నేరుగా ప్రజలకు చేరుగా చేరుతుందన్నారు.అర్హత కలిగిన ప్రతి లబ్దిదారులకు పథకాలు అందు చున్నాయన్నారు.పార్టిలకు అతీతంగా అందజేస్తున్నామన్నారు.సచివాలయ,వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు ప్రజలకు వేగంగా,ఎలాంటి అవినీతికి తావులేకుండా అందుచున్నాయన్నారు.రైతు భరోసా,మహిళచేయూత, ఆసరా,నేతన్ననేస్తం,ఆటోడైవర్లకు,ట్రైలర్లకు,జాలర్లకు,మంగళి,రజకు లకు,45 వయస్సు దాటిన మహిళలకు,పొదుపు మహిళలకు,వృద్యాత్యపు,వితంతు,వికలాంగులకు ఫించన్లు అందజేస్తున్నామన్నారు. గువ్వలకుంట్ల, లక్ష్మంపల్లె,శ్రీరంగాపురం,బోగోలు గ్రామాల వైసీపీ పార్టి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోను ఇస్తామంటూ మోసం చేసిన వ్యకులు అరెస్టు : సిఐ

కర్నూలుక్రైమ్, అక్టోబర్, 08, ప్రభాతవార్త : సమాజ ంలో ఫేస్బుక్ వాట్సప్ సోషల్ మీడియా ద్వారా ప్రజలకు లోన్లు ఇస్తామంటూ ఫోన్ చేసే వారిని నమ్మకూడదు అని రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి. కల్లూరు మండలం పెద్దపాడు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రాజన్న ఫేస్బుక్లో వచ్చినటువంటి వార్త చూసి పర్సనల్ లోన్ కు ఎలాంటి షూరిటి లేకుండా లోన్ ఇస్తామన్నా వార్త చూసి ఆకర్షితుడై వారు కనబరిచిన నంబర్లకు ఫోన్ చేయగా ఇండియన్ బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్అని చెప్పినట్లు తెలి పారు.లోన్ ఇచ్చినట్లుగా అప్రూవల్ కాఫీ వాట్సప్‌కు పంపిచి ఇన్సూరెన్స్ టాక్స్ ఇతర కారణాలు చెప్పి ఫోన్ పే క్యూఆర్ కోడ్ ద్వారా రూ.69 వేల నగదును వెయించుకొని మోసం చేసినట్లు నాగలాపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.వారి అచుకి కోసం చూస్తున్న ఎస్ ఐ సోమ్లా నాయక్ తన సిబ్బందితో వెళ్తుండగా నగర శివారులో ఉన్న తుంగభద్ర నది ఒడ్డున గంగమ్మ గుడి వద్ద నిందితులైన బనావత్ సురేష్,వడ్డే రమేష్ చిట్కి రమేష్ ముంబై రమేష్ అను పేర్ల తో పిలువబడి ఎర్రగడ్డ తండా బలిజే గ్రామం తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇరువురిని అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.58వేలు,పత్తికొండ పోలీస్ స్టేషన్‌లో 5 లక్షల రూపాయలు 3 సెల్ ఫోన్లు 5 సిమ్ కార్డు1 బ్యాంక్ పాస్ బుక్ 6 ఎటిఎం కార్డులను స్వాధిన పరుచుకున్నట్లు సిఐ తెలిపారు.



## శ్రీ మద్దిలేటి స్వామి ఆలయానికి రూ.6.53లక్షల ఆదాయం



శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయం

బేతంచెర్ల,అక్టోబర్8,ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం వివిధ సేవల రూపంలో రూ.6,53,255ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.స్వామివారి అమ్మవారి దర్శనం టికెట్లు,లడ్డూ ప్రసాదాల విక్రయాలతోపాటు వసతి గదుల బాడుగలు,వివిధ వస్తువుల విక్రయాల,విక్రయ దుకాణాల లీజుల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు ఈవో తెలిపారు.స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కోవిడ్-19 నిబంధనలను తప్పక పాటించాలని ఆయన కోరారు.

## కృష్ణా జిల్లా కలెక్టర్‌ను సన్మా



కృష్ణా జిల్లా కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మిడుతూరు,అక్టోబర్ 8,ప్రభాతవార్త: మండలంలోని నాగలూటి గ్రామంలో కృష్ణా జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష తన సమీప బంధువు అజీజ్ గృహానికి శనివారం సాయంత్రం చేరుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వర్గీయ పెద్ద పుల్లారెడ్డి ఇంటికి చేరుకోగా గ్రామ సర్పంచ్ ఉషారాణి,సింగిల్ విండో చైర్మన్ నాగతులసిరెడ్డి, మండల ఉపాధ్యాక్షుడు తుపాకుల నబిరసూల్, సర్వేశ్వర్‌రెడ్డి ఆనకు సాదరంగా ఆహ్వానించారు. పలువురు కలెక్టర్‌కు దుశ్శాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, చిన్న పుల్లారెడ్డి, యల్లారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖలో ప్రమోషన్ల వెల్లువ

కర్నూలు విద్య, అక్టోబర్ 8, ప్రభాతవార్త: ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖలో ఉపాధ్యాయులకు భారీగా ప్రమోషన్లు ఇస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఇటీవల జిల్లాకు కేటాయించిన 1876 పోస్టుల్లో 70 శాతం మరియు ప్రస్తుతం ఉన్న ఖాళీల్లో 70 శాతం పోస్టులకు ప్రమోషన్లు కలి ప్స్తారు. అప్‌గ్రేడ్ చేసిన ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయ పోస్టు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టు, అవసరమైనన్ని స్కూల్ అసిస్టెంటు పోస్టులను కేటాయిస్తారు. నూతన విద్యావిధానం ప్రకారం ఏర్పడిన ఉన్నత పాఠశాలలకు ప్రాధాన్యత కల్పిస్తారు. ప్రతి హైస్కూల్‌కు అవసరమైనన్ని స్కూల్ అసిస్టెంటు పోస్టులను కేటాయిస్తారు. ఈప్రమోషన్లలో ప్రధానోపాధ్యాయుల పోస్టులు 122, స్కూల్ అసిస్టెంట్ గణితం 251, భౌతికశాస్త్రం 114, బయాలజి 165, సోషల్ 184, ఆగ్లం 250, తెలుగు 170, హిందీ 147, కన్నడ 9, ఎస్‌పిడి 204, మొత్తం 1634 పోస్టులకు ప్రమోషన్లు ఇస్తారు.

## పద్మశ్రీ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా



వెలుగోడు,అక్టోబర్ 8,ప్రభాతవార్త: మండల పరిధిలోని రేగడగూడూరు గ్రామంలో నూతనంగా ఎర్పాటు చేసిన పద్మశ్రీ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోలు బంక్) ను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, నంద్యాల శాసనసభ్యులు శిల్పాప రవిచంద్రకిషోర్‌రెడ్డి ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, సంజామల మాజీ ఎం.పి.పి.జగదీశ్వర్‌రెడ్డి, ఆత్మకూరు మార్కెట్‌యార్డు చైర్మన్ దేశం తిరుపం నాగలక్ష్మి, ఏపి జెన్కో డైరెక్టర్ శశికళారెడ్డి, డిసిసిబీ డైరెక్టర్ వెంకటేశ్వరమ్మ, రామిరెడ్డి, వైకాపా నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, బి.శ్రీనువాసరెడ్డి, పెట్రోలు బంక్ యజమాని సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నాగరాజు ప్రంశంసాపత్రం అందజేసిన జిల్లా ఎస్పీ




కర్నూలు క్రైమ్,అక్టోబర్,08,ప్రభాతవార్త : కర్నూలు తాలుకా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎస్ నాగరాజు వీక్లి బెస్ట్ పర్ఫార్మెన్స్‌కు ఎంపిక చేసి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శనివారం ప్రంశసాపత్రం అందజేసి అభినందించారు.కర్నూలు నంద్యాల జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధులలో ఇళ్ళల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు షేక్ నూరుల్లా ను గుర్తించినందుకు.రెండు జిల్లాలో కలిపి మొత్తం 28 కేసులు చోరికి గురైన రూ.33 లక్షల విలువైన 660 గ్రాముల 66 తులాలు బంగారు ఆభరణాలను నిందితుడు షేక్ నూరుల్లా నుండి రికవరీ చేయడంలో మంచి పనితీర కనబరిచి విధులపట్ల అంకితభావం నిబద్ధతతో చేసిన కృషికి కానిస్టేబుల్ ఎస్ నాగరాజును జిల్లా ఎస్పీ అభినందించారు.పోలీస్ సిబ్బందిలో ఉన్న ప్రతిభను గుర్తించి ఇలాంటి అవార్డులను అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వీక్లి బెస్ట్ పర్ఫార్మెన్స్ ప్రంశసాపత్రం అందుకున్న కానిస్టేబుల్ ఎస్ నాగరాజు జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 10న స్పందన యధాతధం

కర్నూలు, అక్టోబరు 8, ప్రభాతవార్త : ఈ నెల 10 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.